పీ[illegible]

చండకౌశిక మనునీనాటకము క్షేమేశ్వరు డనుకవీశ్వరుఁడు గీర్వాణభాషయం దు రచియించినాఁడు. చండకౌశికశబ్దమునకు మిక్కిలి కోపముగలవిశ్వామిత్రుఁ డని యర్థము హరిశ్చంద్రునికారణమునఁ గౌశికుఁడు ప్రచండతను వహించినకథ నిందుఁ గ వి వర్ణించుటం జేసి దీని [illegible] నామధేయము ఘటిల్లినది. హరిశ్చంద్రునిచరిత్రము స్కాం దపురా[illegible]నం బొకవిధ[illegible] ను మార్క ండేయపురాణమునందు మఱియొకవిధము గా [illegible] న వచ్చు చున్నది. రసవంతముగా స్వేచ్ఛమై నాంధ్రీకరించి ప్రకటించిన శం క[illegible] ధము దేశమం దెల్లెడ వ్యాపించుటం బట్టియో మఱి యేహేతువుచేతన గాని స్కాందపురాణోక్తమైనకథయే యాబాలగోపాలప్రసిద్ధ మయినది. ఆ[illegible] నాధునికులు ప్రద[illegible] టక లయందు నదియే మనము చూచుచున్నాము.

సత్యము తప్పనివాఁడు లోకములో నెవ్వఁడేని క[illegible]డా యని దేవేం ద్రుఁడు గొలువున నడిగినప్రశ్నమునకు నుత్త[illegible] చంద్రుఁడనురాజ డొకఁ[illegible] సమాధానమాటమీఁద [illegible] లయి[illegible] తేని బ[illegible] ంకలు నని ప్రతిజ్ఞ పట్టి యాపట్టును నెగ్గించుకొనుటకు నక్రమముగా నో మాయలు పన్ని యామన్నీని నెన్నరానియాపదలపాలు పఱిచి నట్లు స్కా[illegible] దంబునఁ జెప్పఁబడియున్నది తపోధనమూర్ధన్యుఁ డయినవిశ్వామిత్రమహర్షి ని నంతయవి [illegible] ముగాఁ బ్ర[illegible] ంచుట నాటకస్వభావమునకు సరిపడి యుండ దని కాఁ [illegible] వ్వరక్షవి యాపుంతను విడిచి యక్కడక్కడ నొక్కింతమార్పుతో మార్క[illegible] పు రాణోక్తకథాసరణి నీనాటకమును నడిపించి నాఁడు.

హరిహరహిరణ్యగర్భుల విద్యాత్రయమును దాను సాధింతు నని గాధేయుఁ [illegible] పంబుఁ జేయుచుండగాఁ నవ్వి[illegible] లాముష్వర కేకాని మఱి యెవ్వరికిని నుండఁ దని విఘ్నం[illegible]ట్టు, వరాహరూపమున నొక యరణ్యమునఁ బ్రవేశించి, తనచేయి కోర్వలేక మొత్తివెట్టుకొన్న యెఱుకుల మున్నుంచుకొని వేఁట వచ్చినహరిశ్చ మోపాయమున విశ్వామిత్రాశ్రమమునకుఁ గొనిపోయెను. అప్పు డవ్వనిత [illegible] మకు[illegible] లోనికి వచ్చినవిద్యలు “కటకటా! యనపరాధినుల మ[illegible] థల మగ్నికుండమునఁ దోయఁబడుచున్నాము, మందభాగినులను మమ్మురక్షిం డు [illegible] ’డని యంగలార్వగా నయ్యార్తాలాపంబులు తనచెవిని బడినందున నెవఁ డో [illegible] సుఁడు స్త్రీహత్య చేయుచున్నాఁడని యాగ్రహించి యిదిగో మీ [illegible]ప్రదాత[illegible] [illegible]ను. వెఱవకు వెఱవకుఁ డని యారాజు, తోడనే యక్కా ర్యంబునకు రోసి, యెఱుఁగమిం జేసి చూరుసిని మి

గ

ద్దించి పలికెను. అందుమీఁదఁ దోఁక ద్రొక్కిన పాముచలె నామునీంద్రుఁడు మండిపడుచు గా నవ్విద్యలతనికిఁ దపోవిఘ్నమయిన దనుసంతసముతో మాకుఁ బ్రియము మాకుఁ బ్రియము; హరిశ్చంద్రమహారాజా! నీకు జయము నీకు జయ మనుచు నంతర్ధానంబు నొందిరి. తనచిరతపఃపరిభావంబునఁ జేతిలోనికి వచ్చినమహాఫలమును నిమిషములో నిట్లెగరగొట్టి వేసినవాఁడు హరిశ్చంద్రుఁ డని తెలిసినతోడనే విశ్వామిత్రుని కాతనిమీఁద నాఁపరాని కోపము వచ్చి పగతీర్చుకొనుటకుఁ బ్రయత్నించెను. స్కాందమునఁ జెప్ప బడిన దానికంటె విశ్వామిత్రకోపమున కిది సయుక్తిక మైనకారణముగా నుండు నని నేనూహించుచున్నాను. ఇట్లే మఱి కొన్నివిషయములు గూడ దీసి ... మయినమార్పులను

వనె, మీఱుచు ... నాటకము చదువుటవలన నాయాయంశములు గోచరింపఁ

... ఖతి నవి ... చ్చట వివరింప నయితిని.

... నాటక ...

యినను బ్రథమా ...

ము ... రిశ్చంద్రునికి రాఁగలయ ... దివ్యదృష్టిని దెలిసిక ...

ష్టుఁడు ... నా ... రహస్యముగా రేయెల్ల ... రవ

చేయ వల ... అంతఃపురమునకుఁ ...

మఱునాఁ డుద ... తనకొలుకు వేచి ...

ప్రియురాలు ... నని తలంచుకొని తద్విష

రాజు వినూపక ... డు. అక్కడఁ దక్క మఱి యెక

దు శృంగారరసము

హరిశ్చంద్రునభ ... నారునికి లోహితా

యుఁ బ్రసిద్ధనామములు ... పురాణకథా ... రి

పేరు లిందు వరుసగా శైబ్య ... డ ... సామా

న్యముగా విన వ ... హరిశ్చ ... ములు గూడఁ గా

వఁబడ వచ్చును. అట్టివా ... శ్వాసము

న ద్రాపదేయకథాప్రక ... సక్తి ... ఖ్యా

నముఁ జదివిన స్పష్టపడఁగలదు ... వ్రాయఁబడ ... జకిఁ బుత్ర నిర్గ

శేషుఁ డగుశిష్యుఁడు ... కవి యప్పలర ... లిఁగించిన యప్పరా

ము బుభ్బుభుత్తాపనో ... బయినను ఒంకొలవమి ... యొఱాలన ... ంబు

శనం బగుచు దాళసతీసంపుటంబుల దాఁగి యుండి, విద్వత్ప్రభువుల ... పరనామిత

మునె, సంస్థానాధిపతు ... నగు మ॥ రా॥ రా॥ శ్రీ రాజా కొచ్చర్లకోట రామచంద్ర వెంక

టకృష్ణారావు బహద్దరు బీ. ఏ. గారి కారణమునఁ జనువరులవున్నేము పండి యిప్పుడు శుద్ధాకృతిని బయటఁ బడినది ఆవారు ప్రకటించెడు సరస్వతీపత్రికయం దాగ్రంథమ నేకులు చదివియే యుందురు.

క్షేమేశ్వరకవిచరిత్రమును గుఱించి కాని తద్విరచితము లగునితరగ్రంథములను ఱించి కొంత తెలుపుట కిప్పటి కేమియు నాకుఁ దెలియవచ్చినది కాదు. ఈనాటక ..ను దెలిఁగించుటయందు నేను విశేషశ్రద్ధనే పుచ్చుకొన్నాను. అయినను నాకించిజ్జత బట్టి యిం దనేకలోపము లుండ వచ్చును. భాషాప్రపంచమున నభిమానము గలమనీ ంతులు సముచితరీతి వానిం బరిహరించి దీనిం దమయాదరమునకుఁ బాత్రము గా -- ప్రార్థించుచున్నాను.

రాజమహేంద్రవరము.
జూలై 1900 సం॥రం

వడ్డాదిసుబ్బారాయఁడు.



శుద్ధపత్రిక.

పుట.	పద్యము.	పాదము	తప్పు.	ఒప్పు.
	౩	౧	నమః	మః
		౪	దః	దర్
౨౫		౧	చెట్టువ	చె ..ప
౩౮	౧౮	౨	లార్పు	లార్చు
	౨	౪	నాలిఁ	నాలిఁ
		౧	బోయి	బోలు

ఈనాటకమునందలి పాత్రములు.



పురుషులు.

డు. కథానాయకుండు.

ఇకుకచెలికాండు.

రాజునకుశాంత్యుదకముదెచ్చినవాండు.

వ వచ్చినకిరాతుండు.

ప వరా మయినవాండు.

గానము పొందినమహర్షి.

పము.

రిచారకుండు

రాజు కుమారుండు

ఉపా

వటుండు- ర్యండు.

విశ్వేదేవులు. మిత్రుని నిందించినదేవతలు.

ధర్ముండు— గొనుటకుం డాలవేషియయినధర దేవత.

అనుచరుండు—ధ శిష్యుండు

కాపాలికుండు

వేతాళుండు—

పురుషుండు—ధరు రకుం

శైబ్య—రాజుభార్య.

చారుమతిక—చేటి.

హేమప్రభ—ప్రతీహారి.

విద్యలు—విశ్వామిత్రుని హూమకుండమునం బ్రత్య త్రిశక్తులు.

యొలుకలాగున

రాజు — మిత్రు

ఈ సామ్రాజ్యమునకు బాంధరగ చేయుము, వేయు

గూరుచు, నిద యాల్ప

అంబు

ఉ. సద్దుం

వాలిహి ల్లడుఁ

దద్దయు, ఖేదభారముకతఁబునఁ బ్రస్మితంబు చిత్తమున్,

బెద్దగ నావులించలు వేమాన సారెసారెకుం,

గన సైచపను చూపు లేశముఁ

(ఆలోచించి విస్మయముతో) డీక్షా ప్రజాగరవ్రత మాదేశించుటకుఁ బూజ్య

లగు కులపతుల యభిప్రాయ మేమి? గురుశాసన

ము

విదూ— వాసక జ్జిక యగు దేవి ఖండిత

యయ్యెడు నను వేఁ యీ వ్రతమునకుఁ బ్రయోజనము

గానరాకున్న

రాజు— మిత్రుఁడ

విదూ— అయ్యా! నీ కిది భవటునకు నాకు మహా

నర్థము.

రాజు—(సోత్కంఠముగా యమును నటి...) మిత్రుఁడా! దేవి యేమి చేయు

నని నీ వనుకొను

విదూ— చెలికాఁడా! నిశ యని యూహించు

చున్నాను.

రాజు— మిత్రుఁడా! అది తప్పు అందు సందేహ మేమి? దేవి

కోపకారణము గాదు. చూడుము.

ఉ. మంతురు లాఁగిరో, హితసమాజము గోష్టి

కాంతుఁడు, వే బోకర్త నను గా దని ధూర్తుఁడై

వారి

... తయు.   న = ... ౧

వ.

చ. చ... యొయార మొప్పఁ
వలి దగు జామ ...
వ్వల నిక రాఁ
మ్ములఁ గొఱ రేయి ... ౧౦

(చింతించి) మిత్రుఁడా! నిశ్చయముగా నీలాగు

చ. ఉవిద మదాగమాశ యయి యెంచఁ
యవిరళసంభ్రమోద్గమన మై...
నవనవఁ గాంచి యొం డొరులఁ ... నర్వ ...
నవుదల నెత్తనోడు ... ౧౧

విదూ— చెలికాఁడా! కడచిన ... దెవ్వ?
లెమ్ము. మన మక్కడకే పోయి దవిని బ్రసన్ను ... ము.

రాజు— (సశ్లాఘముగా) ఓయీ! నీవు బాగుగాఁ ... రమ్ము. మన మక్క
డకే పోవుదము. (నడచుచున్నారు)

రాజు— (ఖేదముతో నిట్టూర్పు విడిచి) ... బట్టి యిప్పుడ
పోవుట నాకు ఖేదకారణము.

చ. ఎడపడు నాకథం దిరిగి యెత్తుచు, నే నరుదెంచుదారిఁ ...
న్నిడుకొని, గడ్డిపోఁచ చలియించిన నన్నుఁగ నెంచుకలి ; వె
న్కడ నిభృతంబుగా నరిగి కానక యుండఁగ ... ప్రే
యుడి విరినల్లగల్వ ... బోలెడుకన్నులు మూయఁ ... ౧౨

విదూ— (నడచి తెరవంకఁ జూచి సశ్లాఘముగా) ఓహో! చెలికాఁడా! చూడు
చూడు. అలంకరణోపకరణంబులం గొనివచ్చెడు చారువనితలతోఁ బ్రవేశిం
యిదిగో దేవి యిక్కడ నున్నది.

రాజు— (చూచి సంతోషముతో) ఆహా! ఏమి!

చ. చెలి శరగారవుండలుకుఁ జెక్కులఁ గూర్చుదు పత్రభంగి; వీ
నులఁ గడ కొత్తువాలికకనుంగవఁ దీర్చుదు కజ్జలంబు; వే
నలి కుటిలంబు వ్రేలు; నరుణం బధరం బగు ధూసరం బిటుల్
పొలిచినఁ దాంటిదే సుషమ; భూషణమాం బగ నేయు నాఁడగుఁ. ౧౩

శ్రీరస్తు.

శ్రీ పరమాత్మనే నమః.

చండకౌశికనా[illegible]

పాసరుచుం డంచుం గ్రుంచు జగముల్ [illegible]నిత్యత సివిభుం డౌ, యా
యనవిశీతాష్టమూర్తులనె వ్యాప్తము విశ్వము, లేఁడు వంద్యుఁ డీ
తని కనుమాడ్కి, గంకణపుఁ ద్రాఁచు పూత[illegible] ధూళి నర్తనా
దిని బనలగ్న మాపశుపతిప్రసవాంజలి మిమ్ముఁ బ్రోచుతన్. ౧.

చ. కనుఁగవ కెంపు బో[illegible] డి [illegible] రసు[illegible]రి [illegible] మో మొగం
బనయము న[illegible]సన[illegible] కాంకురు [illegible] బచరించుఁ గాత, మా
ననయముల్ వృథా యిఁకఁ, ద్వదాగ్రహ మిచ్చలుఁ గావుతన్ మన
[illegible] యనఁ, ద[illegible] యొదఁ జెప్పనశంకరుఁ డేలుతన్ మిమున్. ౨.

శ[illegible] సమాఘుల, నమాస్య శ్రీ విలాసోల్లసం
బై. నై[illegible]రువికారితన్ భ్రుకుటి వె[illegible]ం [illegible] భ్రాంతమై స్మేరమై,
బ్యానాదం బానరించుచో మరుఁడు రూక్షం బై, కరఁగం ఘృణా
సాంద్ర బై రతి నేద్వ[illegible] మను [illegible] లోవున్ మిమున్. ౩.

[illegible]తమున)

సూత్రధారుఁడు— [illegible]తివిస్తర మెందుకు? దుష్టామాత్యబుద్ధివాగురాలంఘనసింహంబు వుండును, ప్రమాద[illegible]నసముద్ధృతాశేష[illegible]టకుండును, సమరసాగరాంతర్భ్రమద్భుజదండమం[illegible] [illegible]త్కృష్టయాంవరవల్లకుండు నగు శ్రీమహీపాలదేవుని యాదేశంబు గాంచితిని. పురావిదు లుదాహ[illegible] [illegible]ప్రశస్తగాథ యాయన దే గదా!

మ. అనుకూలుం డయి యాశ్రయించి గహనం బౌ నార్యచాణక్యనీ
తిని, మున్నందుల గెల్చి పుష్పపురిఁ బొందెం జంద్రగుప్తుండు; గం
టునఁ గర్ణాటతఁ గాంచువారి మరలం ద్రుంపన్ భుజాదర్పమం
దనుఁ డా శ్రీమహీపాలదేవుఁ డతఁ డైనాఁ డిప్డు నిక్కంబుగన్. ౪.

పారిపార్శ్వకుఁడు— (ప్రవేశించి) ఆర్యా! అమ్మహారాజు నాదేశ మేమి?

సూత్ర— సుప్రసిద్ధుం డగువిజయప్రకోష్ఠునిప్రపౌత్రుం డార్యక్షేమేశ్వరకవి నవీనముగా విరచించినచండకౌశికనాటకమును బ్రయోగించుమనది యని. అమ్మహాకవి నాట్యవేదవిశారదులును విద్యాకలావిదులును లోకజ్ఞులు నగుసభాసదులం గూర్చి యిట్లు పలికి యున్నాఁడు.

క. దోసము లేశము లేనివి
వేసంబు గుణంబు లేనివియు లే వెందున్
దోసమును గప్పి పుచ్చుఁడు
భాసిలఁ జేయుండు గుణముఁ బండితులారా. ౫.

కావునఁ బారిపార్శ్వకా! కుశీలవులతో సంగీతము నారంభింప వేమి?

పారి—(సాశంకముగాఁ దల వాంచుకొని) ఆర్యా! ఆలకింపుఁడు. నాఁడు గ్రహణ కాలమున మీకు దక్షిణ యిచ్చెద నని మాటయిచ్చిన బ్రాహ్మణోత్తముఁడు, తదర్థము నేఁ డరుగుదెంచి కోపపడుచున్నాఁడునఁ గుశీలవు లందఱు వందురుచున్నారు.

సూత్ర—(భయము నభినయించి చింతను నటించి సహర్షముగా) మారిషా! ఈవిషయమున విషాదంపడ నేటికి? ఇదిగో నే నిప్పుడే—

ఆ. వె. ఆలిఁ జూలి నమ్మి యాత్మదేహము నమ్మి
సత్యపాలనంబు సలుపఁబూనె
నెయ్యకొన్న విత్త మిత్తు హరిశ్చంద్ర
పార్థివుండు వోలె బ్రాహ్మణునకు.

(తెరలో) వయస్యా! ఇటు, ఇటు.

సూత్ర—(తెరవంకఁ జూచి) ఓహో! ఏమి! హరిశ్చంద్రమహారా [illegible]త్మాత సూచితంబు లగునాపదలు కుశలపరిణామంబులుగాఁ బ్రారబ్ధధవిస్తరుండగు పురోధసుండు రహస్యమున నుపదేశించిననియమజాగరంబులం బాగరించి పర్యాకులమానసుం డగుతనకుం బ్రియవయస్యుండు బోధాయనుండు దారి చూప నంతిపురముపైపున కిటు బయలు వెడలినవాఁడు, చూడు—

చ. భర మగుతూఁగుచేఁ దొగరుపాఱినసోమరికన్నులం, బ్రజా
గరమున వాడుదేరుముఖకంజమునన్, నిభుఁ డీతఁ డొప్పెడున్,
మరగినయాత్మయాధమును మాపటివేళను బాసి, రేపటన్
విరహకృశానుకీలలను వేఁగుమహాగజరాజ మో యనన్. ౬

కావున నక్కడకే పోదము రా. (నిష్క్రమించుచున్నారు) ప్రస్తావన.

(తరువాత జాగరఖేదము నభినయించుచు రాజును విదూషకుఁడును
ప్రవేశించుచున్నారు.)

విదూ—చెలికాఁడా! జాగరప్రబడలిక గలకన్నులతో నీవదుద్గీర్ణముఖం బగ తాఁబేలునుం బోలె నున్మేషనిమేషంబులం గావించుచున్నను దారి గానక గు

(తరువాత ముందు చెప్పినట్లు చింతను నటించుచు శైబ్యయుఁ జారుమతియుఁ ప్రవేశించుచున్నారు.)

చారు— దేవీ! ఇదిగో ప్రసాధనోపకరణము.

శైబ్య— (ఖేదముతో) ఓసీ! చారుమతీ! యిక్కడ నవి తీసివేయుము. నన్నునే నెందాఁక నలంకరించుకొందును? నా హృదయమున కీయలంకరణోపకరణాసక్తి ననర్థము

విదూ— అబ్బో! ఈమెది గట్టిపట్టే.

రాజు— బాగు! దేవీ! బాగు! సర్వమనోహరంబు లయిన నీయవయవంబులకుఁ బ్రసాధనోద్దేశము నిజముగాఁ బరాభవస్థానమే చూడు.

మ. తరుణీ నీ జిగిమోవి కాసపడె నం దాఁబూలరాగంబు; సుం
దరి! కందోయిని ముద్దుఁ బెట్టుకొన నుత్సాహంపడుం గజ్జలం
బురుసక్తోరుహా! కౌఁగిలించుకొనఁగా నూహించు హారంబు కం
ధర! నీ కేటికి భూషణంబు లవి స్వార్థం బాశ్రయించు న్నిజమ్. ౧౫.

విదూ— మిత్రుఁడా! మనము సమీపింతము

రాజు— చెలికాఁడా! మన మిక్కడ దాఁగి యుండి వీరి ప్రసంగసంభాషణ మాలకింతము (అట్లు చేయుచున్నారు)

శైబ్య— చేటీ! చారుమతీ! అశ్వథమున నాఁడిడించియు మరల నన్నార్యపుత్రుఁడు విప్రలంభగోచరం గావించెను గదా! స్వభాగ్యా నాభాగధేయంబు లవిశ్వసనీయంబులు. వాని కింకఁ బదివేల నమస్కారంబులు.

రాజు— ఓ మనస్విని!

క. ఘనపటలాంతరితుఁడుగా
నినుఁ డజ్జని మోము ముడుచు, నేమిగ యుపాలం
భన మయ్యెడు నయ్యది యా
యన కెట్టులు విప్రలంభ మది పద్మినికిన్? ౧౬.

చేటి— దేవీ! నవిచారము మానుము. రాజులు బహుభార్యులు గదా!

విదూ— ఆ! బానిసముండ! బహుకార్యు లని చెప్పుము. ప్రియమిత్రు నూరక యపదూఱుపాలు చేసెద వేల?

రా— చెలికాఁడా! దీని మీఁదఁ గోపపడకుము.

క. యముఁ గని సఖుల కపం
[illegible]

కనుఁగొనలవి ఘోర్యపాలం

భవ్యమునకుఁ బాత్రత లభించు బహుపుణ్యులకున్. ౧౬

శైబ్య — (విస్మయుచున్నది)

చేటి — దేవీ! ఈ చెల్లె మూఁడిల్లులును. అతిమాత్ర మైనయమాయికత్వము చేత నీ మహారాజును మీఁదుఁ బెట్టిఁకదా నీవు. అవ్వా! నీ విప్పుడు నన్నడిగితివా, ఆయన నిన్నుఁ జూచినను నీ వాయనను జూడకుము. ఆయన ని న్నెంత మంచిమంచి మాటలతో బతిమాలుకొన్నను దడవుగ నీ వల్లసములాడి యాయనను ఖేదపెట్టుము.

శైబ్య — ఆర్యపుత్రుని జూచుఁ గగలన్న డీపాదుమనస్సుమీఁద నాయధికారము సాగినపక్షమున నీమాట నీ చెప్పినట్లే తప్పక జరిగించెదనే.

రాజు — (త్వరగా సమీపించి) ప్రియురాలా!

క. నీ కే నెపుడు విధేయుఁడ
నే కద, మత్సరత నున్న నీ డెందము పై
నీ కేమిట నధికారం
బో కంజదళాక్షి! సాగ కుండును జెపుమా. ౧౭

[illegible]! శుభము.

(ఇద్దఱును సంభ్రమముతో నిలుచున్నారు)

శై [illegible] నసలో) ఓహో! ఆర్యపుత్రుఁడే! కానీ (ప్రకాశముగా) జయము ప్ర
జ. [illegible] ప్రా [illegible]

చే — [illegible] హా [illegible]జే! నే నన్నమాట లాయన చెవిని బడి యుండును. కానీ [illegible] జయముజయము మహారాజ! దేవా! ఇదిగోఁ బీఠము. దేవర [illegible]దుఁ గూరుచుండుఁడు.

(అం[illegible]ఱుఁ గూ[illegible]న్నారు)

రాజు — (కడుదడవు దేవివంక విలోకించి) సుందరీ! ఇదిగో నిప్పుడు —

చ. దగగాని వేగుఁబోక విరిదమ్మి[illegible] దకొమ్మ ప్రాలుఁగా
నెగయుతెలుంగునన్ జిగిననీని [illegible] ఉద్యగించలఁబుతో
సొగసుగ నావయిం బొలయుచూ[illegible]కుట్నఁ గ్రమ్మఱించి తే
మగపడెఁ దన్వి! నాయెడ దయ న్మరలి చెదు నేర[illegible]తలో. ౧౮

మఱియు నోమనోహారిణి!

క. నగల ననాదరణము నీ
వగపఱిచినఁ గొదవ యొదవ దభిరామతకున్

జిగి మేనఁ గాని నా కది
మగువా! ప్రకటించు నీదు మదిమనికితమ్ముల్. ౨౦.

శైబ్య — నిద్రాలసంబు లైన యీయవయవంబులతోడను, ప్రజాగరమంథరంబు లైన యీ శోణ నేత్రంబులతోడను దేవరవారు మిక్కిలి చక్కఁగాఁ గనఁబడుచున్నారు గదా నామాట కేమి? (కోపమును నటించుచున్నది)

రాజు — (తడవుగ దేఱిచూచి) ప్రియురాలా! అనుగ్రహింపుము మనుగ్రహింపుము.

చ. మదనజయధ్వజంబు నుపమను న్నగు వక్రపుబొమ్మ తీఁగ నీ
మదుట నదేల తాండవనసూనము సల్పుచు నుండెఁ జండికా!
మృదుపవమానకంపిత పరిస్ఫుట బంధుక జాంధవంబుగా
నదరెదు నేల నీ కనమయంబున నిట్లధరోష్ఠబింబముల్. ౨౧.

(దోసిలి పట్టి)

ఉ. కమ్మ ప్రసన్న పూర కలుకన్ వహియించెద వేల కోపనా
యెమ్మెయి నెంచి తీవు నను నే నటు గాదిది నమ్మవేని దం
డమ్ము విధింపు పోలఁటు నాకు గుణాగుణనిర్ణయమ్మునం
దు మ్మహనీయ లాకులపతుల్ బలితంపుఁ బ్రమాణ మయ్యెదర్. ౨౨.

(ప్రతీహారి ప్రవేశించి)

ప్రతీ — జయము జయము మహారాజ! ఇదిగోఁ గులపతులసన్నిధినుండి యొక తాపసుఁడు వచ్చియున్నాఁడు.

రాజు — హేమప్రభా! ఆలసింపక సాదరముగాఁ బ్రవేశపెట్టుము.

ప్రతీ — దేవా! చిత్తము చిత్తము. (నిష్క్రమించెను)

(తరువాత శాంత్యుదకమును జేతఁ బట్టుకొని తాపసుఁడు ప్రవేశించుచున్నాఁడు)

తాప — (విస్మయముతో) ఓహో హో!

సీ. ఇది యేమి యీశ్వర్య మిందుబింబము క్రిందఁ గబళంబుగా కె స్వర్భానుఁ డొడిసి
యేమీ మహాఘోర మీదిశావలయంబు కావిరుల్ గ్రమ్ముఁగాఁ గాలఁ దొడఁగె
విద్ధూరమే మయో వెసఁ దొంతులవోలెఁ బృథుసౌధములు గూలఁ బృథివి యూఁగు
నెగసి యుల్కాదండమే మిటు ఖండించె రెండుగా మార్తాండమండలంబు
దారుణోత్పాతములు గదా తలఁప నిన్ని
గంచుదివియల వెదకినఁ గనికరంబు
గానఁగా రానిహతవిధికపట మకట
యేమి మూఁడింప నున్నదో యింక నింక

అయినను గురుజనులపరామరికవలన నిది యిప్పుడుఁ గుశలపరిణామము కాఁగలవు.

తే. గీ. శాంతివలనను బ్రాహ్మణస్వస్తివాచ
నంబువలనను స్వస్త్యయనంబువలన
దానమున సజ్జనానుకీర్తనమువలన
కును మహాత్మా తదుస్స్వప్నశమన మగును.

అందుచేతనే మహానుభావు లయినకులపతులు సర్వోత్పాతప్రశమనంబుగా నిజ రబ్ధస్వస్త్యయనకర్మశేషభూతం బగునీ శాంత్యుదకమును రాజునకును రాణికి నిచ్చి రమ్మని నన్నంపినారు

ప్రతీ— (ప్రవేశించి) అయ్యా! ఇటు, ఇటు. (సమీపించుచున్నారు)

తాప— (సమీపించి) రాజా! నీకు శుభము.

రాజు— (తొందరగా లేచి) స్వామీ! నమస్కరించుచున్నాను.

శైబ్య— మునీంద్రా! ప్రణమిల్లుచున్నాను.

తాప— రాజా! జయశాలివి గమ్ము. సాధ్వీ! వీరమాతవు గమ్ము.

రాజు— (తొందరగా) పీఠము పీఠము.

ప్రతీ— (పీఠము గొని వచ్చుచున్నది)

రాజు— స్వామీ! ఇదిగోఁ బీఠము. కూర్చుండుఁడు.

(అందరుఁ గూర్చున్నారు)

రాజు— హేమప్రభా! నీవు ద్వారముకడ నుండుము.

ప్రతీ— చిత్తము దేవా! (నిష్క్రమించుచున్నది)

తాప— రాజా! మహాత్ములయినకులపతులు తమయాశీస్సులవలన నుత్కృష్టప్ర సంపన్నంబు గావించి నిశాప్రజాగరాంతంబునఁ గాంతాసహితంబుగా శిరస్సునఁ జల్లుకొనుటకు స్వస్త్యయనశేషము నీ శాంత్యుదకము నంపినారు.

రాజు— (హర్షములో దోసిలిపట్టి) మహాప్రసాదము.

తాప— మ. శమితాంహస్స్వయమంత్రపూతమును బుష్యుత్ప్రాత్ర తేజోనలం
బమితప్రోన్ముఖదుర్విపచ్ఛమనసంప్రాప్తైకసత్కర్మశే
షమునిర్వాచ్యమహత్వమీయుదక మైశ్వర్యంబు నీ కిచ్చెడుం
బ్రమదంబుం బొదలించుఁ గాత మఖిలాపత్తుల్ నివారించుతన్.

రాజు — (స్పర్శను నభినయించి) ఆహాహా!

క. అంతఃపుత్రబీజమునకుం
కలుగం బ్రసవాంకురంబు కారణ మిది, వే
వేలుఁగుఁగులము కెంతే డ్డైత్రుఁగఁ
దల దీనిప్రసాదమునఁ గదా యెత్తి రిలన్. ౨౬.

ాప— పూజ్యురాలా! శైబ్యా! కులగురులయాదేశంబున గృహదేవతలకును భూదేవతలకును సవిశేషముగా నీవును సమారాధనముల జరపవలయు.

బ్య— (దోసిలి పట్టి) స్వామీ! చిత్తము.

ాప— రాజా! నీకు శుభమవుఁగాక. నేను బ్రారబ్ధవివిధవిధివిస్తరు లగుకులపతుల సంభావిం నరుగుచున్నాఁడ. (నిష్క్రమించుచున్నాఁడు)

బ్య— (వై ్యముతో) ఓసీ చారుమతికా! ఆర్యపుత్రునకు నిశాప్రజాగరము మహానుభావులు కులపతులే యాదేశించిరి. అయ్యో! నమ్మకము లేనియీపాడు మనస్సు న న్నెంత దురాత్మురాలిని జేసినదే. కానీ. ఈలాగు చేసెదను. (దోసిలిపట్టి ప్రకాశముగా) ఆర్యపుత్రులు న న్ననుగ్రహింతురుగాక.

ాజు— (అనురాగముతో) ప్రేయసీ!

ఉ. చెన్నఁటితప్పిదానఁ గలుషీకృతచిత్తుఁడ నయ్యు నాకు నో
యన్నులమిన్న! నీయనునయం బిది గ్రాహ్యము యందు వేని, నీ
ప్రసన్ననిచెక్కుటద్దములఁ బత్రములన్ రచియింతు ముత్తెపుం
బన్నసరంబుఁ గంబుసుషమం బగుకంఠమునన్ ఘటింపుచున్. ౨౭

్య— (సిగ్గు పడుచున్నది.)

జు— (అట్లుచేయుచు) ప్రియురాలా!

చ. చెమరు గగుర్పు నీకు జిగిచెక్కుల, నాకు వడంకు గేల, నే
కమమున నాప్రియ నా మకరికల్! సకలంబు వృథా శ్రమంబు, హా
మెడఁ గూర్పఁగా నది తరంగిత మాచుఁ గుచాగ్రసీమఁ, గం
పమును మదీయహస్తసహవాసభవంబును మాన దుగ్మలీ. ౨౮.

ఆర్యపుత్ర! కులపతు లానతిచ్చినట్టు లాచరింపఁ బోవుచున్నదానను.

(ను నిష్క్రమించుచున్నారు)

— మిత్రుఁడా! సోత్కంఠుఁడ నైననే నేలాగునఁ బ్రొద్దు పుత్తును?

— చెలికాఁడా! నీవు దేవిమాటలను జెప్పుకొనుచు సంతోషింపుము. నేనును భోజనప్రసంగముతోఁ గాలము పుత్తును.

వనచరుఁడు— (ప్రవేశించి) జే జే దేవరా! అవధారు సామీ!

బెట్టిదపు మట్టియకొట్టుకొనం బిట్టు గోరాడు తుంగపట్టులం బుట్టిన నెత్తా వెల్లువపాఱ్ఱఁ బెల్లు పలచుమూర్పు గాడ్పులం దంత యంత్రాంతరదరచర్వ్యమాణంబు లగు తెల్లనికొట్టిగడ్డలపిండి యిట్టట్టుఁ జెదరి విప్రకీర్ణ ప్రతిపక్షజయోపార్జితనిజయశఃపటలంబు నుం బోలెఁ గాలమేఘంబునం గురియు కరకవర్షంబునుం బోలె దశదిశాభాగంబులఁ గప్పఁ, బెద్దకాలంబు నుండి మెండుకొనియుం వేరంపుఁ గారణంబునం జేసి రోసంబునం బూర్ణశశాంకమండలంబునుండి నింగిఁ బలిమిం గళాయమానంబుఁ బెకలించి కబళించెడు తుదిరేయిటికటికిచీఁకటిమొత్తమ్మునుం బోలె దశనాంతరాళఖండనభయకుండలాయితవ్యాళదండనురశరాళవికటదంష్ట్రాయుగళంబున ముఖమండలంబు భీషించ, నేపకోపానలంబు సెగముసుం బోలెఁ దరలతరజిహ్వాప్రవాళంబు గ్రాల, విద్రావితవనసింహసంహతి యగు నిజగర్వగంభీరఘుర్ఘురారావంబునం బెదరి తమతమజాతి కనుగుణంబుగా పాపోవు నాఖుశార్దూలాదివ్యాళజాలంబుల కోలాహలం బాకించి యాగ్రహించి లెక్కించిన కర్ణద్వయంబు ముత్తియపుఁజిప్పదోయింజప్పటలు సేయ, రూక్షతరపింగాక్షివిక్షేపం బగు నిశితకరవాలవివరేంద్రనీలకజ్జలతమాలశ్యామలస్థూలకాయంబు స్ఫులింగశేషం బగు దవదహనమషీరాశి నీసడించ, వికటతటిచ్ఛటాకడారకేసరకలాపంబున నిరంతరపరిధ్వానలగ్నదావానలోద్గారభాస్వరం బయిన నతాశితధరావలయలీలాసముత్థితం బగు మహావరాహంబునుం బోలె నొకవనయూథాధిపతి మృగవ్యభూమిని బ్రవేశించెను. అవధరించి దేవర చిత్తానుసారము చరింపుఁడు. నేను నక్కడకే పోవుచున్నాను

రాజు— (సంతోషముతో) ఆహా! నా కిప్పుడు వినోదస్థానము లభించినది.

విదూ— (కోపముతో) ఓహో కాఁడ ముల్లుకంపలలోను ఱెల్లుదుబ్బలలోను బడి మిట్టపల్లంబు లనక యాఁకొండ్లవలకు లోఁగుచు నడవులలోఁ దిరుగులాడవలయుట యీ బహుప్రత్యవాయంబు నాఁ జనువేఁట నీకు వేడుక.... నిఁక లోకములో న్యాయస్థాన మేది యుండును?

రాజు— రాజులకు వేఁట యత్యంతోపకారకము గదా! చూడు—

ఉ. మానసంబునకు హాయి ఘటించుఁ; జలించు లక్ష్యము
దలవముచుఁ స్థిరత్వ మఖిలాంగము లాఘవ మొందఁ జేయు నె
క్కొలుపుఁ గడంక బుద్ధి; గలఁకుంబలె నెంతయు నారోగ్య మింత

దలఁపక వేఁట సంభ్రమ వ్యసనం బిది రాజుల కెంచఁ బండితుల్. ౨౯.

కాఁబట్టి రా మన మక్కడకే పోవుదము.

(అందఱు నిష్క్రమించుచున్నారు)

గ. ఇది శ్రీపరమేశ్వరవరప్రసాదలబ్ధసరసకవితాధురంధర వడ్డాదిసాధువంశక్షీర నీరాకరరాకాసుధాకరాచ్చనామాత్యపౌత్ర హరితసగోత్ర పవిత్రగుణకదంబ లక్ష్మాంబాగర్భశుక్తిముక్తాఫల సూరపరాజప్రధానతనూభవ విబుధవిధేయ సుబ్బరాయనామధేయాంధ్రీకృతం బగుచండకౌశికనాటకంబునందుఁ బ్రథమాంకము.

ద్వితీయాంకము.

(తెరలో) ఓహో వరాహాన్వేషులార!

మహాస్రగ్ధర.

కలఁచుం బంకంబుఁ, ద్రెంచుం గమలిని, సమలుం గందళమ్ముల్,
జల మీఁదుం గూల నొడ్డుల్, స్థపుటములుగ ముస్తాస్థలుల్ సల్పుఁ, దూఱుం
బలుగోనం, దక్కెఁ డక్కెఁ, బఱచుఁ బఱచు, వే భల్లకుల్ చిమ్ముఁ దంచుం
బలముల్ వెన్నాడి గాలింపఁగఁ జొరఁబడెడుం బంది కాంతారభూమిన్. ౧

కాఁబట్టి యడవుల నెల్ల నరికట్టవలయును.

సీ. గహనావరోధభూర్వహజాలికులు జాలబంధంబులను బొంతఁ బన్నవలయు
భషకసంఘములు వనాభ్యంతరంబున జాగిలములపట్టెడ లెడల్పంగవలయు
నలయ వాజులు వనస్థలమెల్లను పాశహస్తులు రాహుత్తు లలమవలయు
దండధరుల్ పూనుదంతలరౌతు లంతకుల్ బలెఁ గాన గజిబిజింపంగవలయు
మందరాచలమంథానమథ్యమాన
కలశపాథోనిధానంబు దలఁపు రాఁగ
నధికవనసత్త్వసంక్షోభ మావహిల్ల
ధీరలుబ్ధకపారంబు తిరుగవలయు. ౨.

(తరువాత రౌద్రోజ్జ్వలవేషుండయి సంభ్రమించుచు విఘ్నరాట్టు ప్రవేశించుచున్నాఁడు)

— సాశంకముగాఁ దనతో)

విసమాధికిన్ శివుఁ డయంగజకేళికి దత్తుసల్పిన

[illegible]

తరము సమాచరించెదుహితవ్యవసాయపుఁబంట మాపుత్రే:
పరమవిలాసమై యెవఁడు భాసిలు, నే నలక్షుణ్ణుఁడం గదా.

కావున నే నిప్పుడు——

చ. జలజజశార్ఙ్గిశంభులయసాధ్యపువిద్యలు మూఁడుం సుగ్రవుం
బలుపుఁదపంబునం బడయు వాఁ డగుతాపసుచుండి ముజ్జగం
బులను సముద్ధరింతుఁ గిటిమూర్తిని గ్రిడమెయిం ధరించుచుం
బ్రాయమునందు నాదిమవరాహతనుండు ముకుందుఁడుం బలెన్.

అట్లు చేయుట యుక్తమేగదా!

చ. భువనములన్ విధాత సలుపున్, హరిగాఁడు హరుండుగాఁడు; కే
శవుఁడు భరించు గోప్త యవి, శంభుఁడు గాఁడు విరించి గాఁడుమా
ధవుఁడు హరించు హర్త యవి ధాత్రుఁడు, గాఁడు విధుండుగా డసం
భవ మగుఁగాక యొుం డొకని పట్టున నెట్లఖిలంబు సిద్ధియో.

(ఆలోచించి) అయినను బరమనైష్ఠికుఁ డగునీతనియం దసంభావ్య మొకటి ... గాని మునిస్వభావంబులు సులభకోపంబు లనియుఁ గాను ... ంతు అనియు నికార్యంబునకుఁ గడంగితిని. ఫలిత మెం దు. యము. జాలం.

(తె) అతినిబిడవ ంతర్ధానగర్వితవ ... దుండు.
ఁబడుచుం ... పి ...
... ను గయికొన్నచందమున నక్కట! ... నెలయించి దవ్వగాఁ
గొని చనుదెంచి తేల మడుగుల్ వెయి? నీ విపు డింత ధావకం
బడి తేని దామరవనంబుల నింకిటుఁ ... వె... దున్.

—— ...ని హర్షముతో ఓహో ఇతఁడు ... మీపించె నే నిపుఁ డీలా ... బోయి యెవ టిమాయ నే యవలంబ ... యెదను (సత్వరముగా నడచు ... న్నాఁడు.)

(వాత బల్లవుని వెంబడించుట నభినయించుచు రథమెక్కి రాజును ... వేశి చున్నారు)

(... చున్ నిమే న" అను పూర్వోక్తపగం ... చు ముందు చూచి స ... ముతో) ఆర్యా ఆర్యా! వరా... మనకుఁ జ ... న్నట్లే తోఁచు న్నది. —చూడు.

చ. నమలుతఱిం దొరంగుకవణంపుబిసంబులు గప్పె నీవన
క్షమను గలంగి పాఱునుదకంబులధార లివే సరస్తటిన్,
శ్రమగళితోరుఫేనముల శాద్వలముల్ శబలంబు లిందు, సాం
ద్రము ధృతమాస్త సారభము తచ్ఛ్వసితంబుల మారుతం బిటన్. ౭

(మరల నిపుణముగాఁ జూచి సంతసముతో) ఆర్య! ఆర్య! ఇదిగో నది, చూడుచూడు.

ఉ. జోక పొడం గదల్చుకొనుచున్ వెసఁ ద్రవ్వినదుంపతోడిప
ర్యాకులలోలనాలవికచాబ్జము నోరను బూని, లో నిగూ
ఢాక. ... నాభినల మానసపద్మముఁ జేర వెండి దం
... మాద్భుతిని గ్రాలుమహాకిటి నాఁ దనర్చెడున్. ౮

సూతు—(సకౌతుకముగా విలోకించి) ఆయుష్మంతుఁడా! చూడుచూడు.

మ. తిరుగం గ్రొవ్వున వచ్చి లక్ష్యమయి భీతిం దోన వె న్దీసి ముం
దరిపాదంబులు సాఁచి, కుంచుచరమార్ధం బీడ్చుచున్ ముందుకున్
ద్వరితశ్వాసవిదీర్ణసృక్కవివరభ్రశ్యద్బిసాంకూర మా
విరిగోటం దరిసించు నీ కన గతప్రీడావిలక్ష్యాస్యమై. ౯

రాజు—(బాణమోక్షణమును నటించుచు సమీపించియంతటఁజూచియాశ్చర్యముతో
ఆయ్యో! యీనిమిషముననే మాయమై పోయిన నిమీఁద ననవసరమున బాణ
మోక్షణము గావించితినే.

చ. కనుమొఱఁగున్ క్షణంబు, క్షణకాలము దృగ్విషయం బగున్, మఱిన్
జనుఁ గడు ... ఁగా, మరల సన్నిధియందుఁ జరించు, గ్రిమ్మఱున్
వెనుకను బ్రిక్క నంతటను వెండి భ్రమించు; మెఱుంగు వోలె ని
ల్వని దనుదీని నెక్కరణి లక్ష్య మొనర్తునొ తోఁప దేమియున్. ౧౦

(నిపుణముగా నరసి దూరము చూచి యానందముతో)

ఓహో! వరాహ మీమహారణ్య మతిక్రమించి ప్రసన్నభూమి నధిరోహించినది.
ఆర్య! గుఱ్ఱములను వేగముగాఁ దోలుము. ఇఁక నిదియెందు బోఁగలదు?

—(అట్లు చేసి రథవేగము నభినయించి) ఆయుష్మంతుఁడా! చూడుచూడు.

చ. వెనుకను బెండుమూరమున వీచెడుగాలిని మీఱుచున్ వడిన్,
... సమున లక్ష్యమున్ గలయఁబోయెడు నామది వెన్నడించుచున్,
... చలధ్వజాంశుకము దాఁకఁ బయోదము నీశరాళితో
నరి గాఁగ నయంబు నాడన్ భవదీయరథంబు వాఱెడున్. ౧౧

రాజు—(విస్మయముతో) ఏమిది!

చ. చదలఁ జరించుచున్ బవనజైత్రజవంబున నంబురాశి గో
ష్పదముగఁ జౌకళించురథవాజులతోఁ దనుఁ గూడమట్టి సా
కదిర! విభిన్నకజ్జలచయప్రతిమానవినీలకాయ మీ
కోదమువరాహ మర్త్యమునకుం దమమట్టులు దూరదూర మౌ. ౧౭

(ముందు చూచి ఖేదముతో) అయ్యో! యీమహారణ్యము నతిక్రమించి వెంట యదృశ్యం బయినదీనియడుగులజాడ యయినను గానరాకున్నది. కానీ, ఇ గోనెట్టయెదుటఁ దిన్నగా నున్నయీయరణ్యరేఖ నిప్పు డన్వేషించెదను. (అట్లు— యుచు సంతోషముతో) ఓహో! యిది తపోవనోపకంఠము గావలయు. శ్చయమే.

చ. ఒకయెడ వేళ్ళతో బెఱికి రొక్కెడఁ గోసిరి దర్భబీళ్ళు; పూ
లకు దయ నందుకో రివటలన్ లత లిం దిసుమంత వంగె; నా
ల్పికొనుటఁ జేసి వల్కలముఁ జె ట్లిట గాయపడెన్; [illegible] ఱగుప్రా
ప్రిక మొనర్చు నీతరువరంబుల నిప్పుడె [illegible] టిన్నముల్. ౧౮

[illegible]ఁ జూచి సంతోషముతో) ఆ[illegible]! చూ[illegible] చూడు.

చ. [illegible]లుకలు స్వాగతంబును వచిం[illegible]ఁ గదంబపుఁదొఱ్ఱబోదియన్;
[illegible] [illegible]
[illegible]
నవంకఁ [illegible] [illegible] దృష్టులన్.
[illegible] యగుని[illegible] [illegible] వేడుకఁ దగదు.

[illegible] [illegible] నీరు [illegible] జేయుము. ఇం[illegible] [illegible]
[illegible] [illegible] పాదసా
[illegible] [illegible] !

సూతు—[illegible] [illegible] చుచున్నా[illegible]

రాజు—(చింతను [illegible] ఆహా! బెడఁదల [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
[illegible] మది [illegible] మమ
[illegible] [illegible] [illegible]
[illegible] దూలి [illegible] మమ[illegible]

(వినయముతో నడిచిభయ మభినయించి సాశంకముగా) ఆహా! యేమిది! అవి నయదురాలోకంబు లైనయీతపోవనంబు లపూర్వంబు లగుటంజేసి సాపరాధుల కుంబోలె సాధ్వసముం గలిగించుచున్నవి. తేజస్సులలోఁ సర్వాభిభావియు ననభిభవనీయంబును నగుతపో __ ర్త తేజం బనిర్వచనీయంబు గదా!

క. అడుగ __ జడు పి __ నా
కడవి ప __ ంతము మనోజ్ఞ మయ్యును, మెత్తం
బడు నెల్లతేజములు తమ
పొడమినకడ నిప్పు __ దునఁ బోలెన్. ౧

(భయముతో నడుచుచున్నాఁ)

(తెరలో) ఆర్యులారా! రక్షింపుఁడురక్షింపుఁడు. ఏయపరాధము నెఱుంగనియనాథల మశరణ్యులము; అయ్యయ్యో! _ తిదారుణముగా నగ్నిహోత్ర మునఁ ద్రోయఁ బడుచున్నాము. మందభాగినులను మమ్ము రక్షింపుఁడు రక్షింపుఁడు.

రాజు—(విని యవష్టంభముతో) ఓహోహో! చేరువ నీవైపున భయార్తిం రిన యాఁడువారలదియుం బోలె నంగలార్పు వినవచ్చుచున్నది. (అచె __ ఖు ఏమిది! ఇది తపోవ __ _ య తు __ సంభవ మౌ __ . కా నీ సమీపించెదను. (అట్లు __ చున్నాఁడు)

(తెరలో హెంటియల్లే వినఁబడుచున్నది)

రాజు—(విని సా __ భము __ భయార __ కభయ మభయము. (క్రోధముతో) హా!

ఉ. క్రూరుఁ డనాత్మనీన మ ఘోర __ = __ ర్మముం దప
శ్చారివనీవిరుద్ధము నృశంసము నెవ్వ __ ర్చు, వాని నా
.. రసి గొంతుఁ గోసి మెయి తున్కలుతున్కలు చేసి యుజ్జ్వల
ద్భైవవహ్నికీలలను భ __ ముగా నవి యెల్ల వ్రేల్చెదన్. ౧౭

(__ డచి తెరవంకఁ జూచి విస్మయముతో) ఓహో! యగ్నిహోత్రమధ్యంబున నా __ బయి భయార్తత నంగలార్చుచు దివ్య రూపంబునం దేజరిల్లు నారీత్రయం బుతో నన్నిహితహోమసాధనుం డయి యగ్నిశాలయం దున్నవీఁ డెవ్వఁ డయి యుండును? నిజముగా వీఁడు తాపసవేషధారి యగుకొండొకపా __ ం __ ండు గా __ లయు. (త __ పశాత హోమము నభినయించుచు విశ్వామిత్రుం __ , యథాని __ గా __ ్యలును బ్రవేశించుచున్నారు)

విశ్వా—(ఆశ్చర్యముతో) ఓహో! యేమిచెపుమా.

ఉ. పూని హవిస్సు మంత్రపరిపూత ముపాంశున నే నొనంగఁగా
నైనను గాఁడు లేశము హుతాశనుఁ డియ్యెడ దక్షిణార్చి; హా
చైచ్నక్రియాపరిభావమున నద్దిర! యెుద్దకు నేగుదెంచి రీ
చానలు విద్యలైనను వశంపడ కుందురు నా కిదేమొకో. ౧౮

(సమాధి నభినయించుచున్నాఁడు)

విద్య—(పూర్వోక్తము పఠించుచున్నారు)

రాజు—(సత్వరముగా సమీపించి) భయార్తులకభయ మభయము. అరే! దురాత్మ! పా
షండాధమ! నిలునిలు. ప్రచ్ఛన్నరాక్షసుండ వగునీమాయాప్రపంచ మిదియేమి?

ఉ. కేల వరాక్షమాల, తలఁ గెంజడలున్, మొల వల్కముల్, దప
శ్శాలుల దైనయీపరమశాంతపువాలక మేమి? యోరిచం
డాల! జుగుప్సితం బకరుణం బగు స్త్రీవధ, పాతకోత్సవో
ద్వేలమనం బిదే మనుభవింపుము కర్మఫలంబు ని[illegible]డే. ౧౯

[illegible]—[illegible]ంవరణము నభినయించుచుఁ గ్రోధముతో)

—. అ[illegible]త్కర్ణకఠోరభర్త్సనమిషవ్యాఘట్టజం బాంతర
ప్రసభక్షోభసమాధిభంజనవభస[illegible]స్వరద్దీపి నా
[illegible]సద్మ[illegible]ధజజా[illegible] [illegible] తయ[illegible]న
[illegible]సరోద్యత్ప్రలయా[illegible] నాఁ ది[illegible]భువ [illegible] చ్ఛనేఁ [illegible]గుతన్. ౨౦

[illegible] [illegible]షముతో) మాకుఁ బ్రియము, మాకుఁ బ్రియము, జయముజయ
మహారాజ! నిప్ర[illegible]ంచి)

[illegible] క్రోధము [illegible] యేమిది! దు[illegible] డీహరిశ్చంద్రుఁడే
[illegible] యుఁ డైనా[illegible] అరే! క్ష[illegible] యాధ[illegible] నిలునిలు.

తా[illegible]. హ[illegible] ఁడు గాక, చంద్రుఁ డగుడు గాక, [illegible]ంద్రమో
[illegible] హరుఁడె యగుడు గాక, దాని కేమి మూఢ, యీ
మవిద్య లంతరింపఁ[illegible]బెట్టిదంబు గా
నెరియునాదుక్రోధవహ్ని కింధనంబు గావు రా. ౨౧

[illegible]రోదురా

— య[illegible]కేళిమయుండు భూతకరుణాశాంతుండు దా నయ్యుఁ గ్రీ
డాయత్తాత్మసమాధిభంగవిరసా[illegible]భ్రుకుటీభీషణుం

దై యాకృష్టశరాసు మారుఁ గని ఫాలాక్షుం డెటుల్ చేసెనో
చేయం గౌశికుఁ డల్లె నిప్పుడు దృష్టిం గ్రోధభూయిష్ఠుఁ డై. ౨౨

రాజు—(సంభ్రమించుచుఁ దనలో) అయ్యో! యేమిది! ఈయన భగవానుఁడు కౌశికుఁడా? వారు పూజ్యురాండ్రు విద్యలా? వారిసిద్ధికిఁ బాపాత్ముఁడను నే నీయన కంతరాయ మైతిని గదా! నిజముగా నింధనప్రాయుఁడను నే నవివేకంబున నంబ్రస్ఫురచ్ఛిఖాకలాపం బగు జ్వలనంబును ద్రొక్కితిని.

విశ్వా—(క్రోధముతో)

చ. కడఁగినసాధనం బిటు విఘాతము నొందుటఁ గ్రోధమెచ్చి నా
చెయి ంచుశాముసకుం గడు వేగిరపాటు; నెవ్వఁడో
ంచన దల్లజాలిఁ దలపెట్టుచుఁ దానును సాహసాంక మీ
యెడమకరంబు చాపమున కెంతయు నేడ్తెఱ సేయు నిత్తఱిన్.

(లేచుచున్నాఁడు)

రాజు—(భయముతో సమీపించి) స్వామీ! నమస్కరించుచున్నాను.

విశ్వా—(క్రోధ మభినయించుచున్నాఁడు.)

రాజు—(పాదములం బడి) భగవానుఁడా! క్షమియింపుము క్షమియింపుము. స్త్రీజనార్త ప్రలాపమాయావంచితుండ నయి యెఱుంగనివాఁడ నయిన నన్ను క్షమియింపం దగును.

విశ్వా—ఏమీ! “యెఱుంగనివాఁడ నయిన నన్ను క్షమియింపం దగు” ననెదవుగా; ఓరోరి క్షుద్ర! నన్నే నీ వెఱుంగవు గా!

ఉ. జాతిస్వయంగ్రహంబున నెసంగిన దుర్లలితైక విప్రుఁడన్
బోతరపున్వసిష్ఠముని పుత్రులకానకు వీతిహోత్రుఁడన్
నూతనసర్గసోద్యమ వినోదనభీతజగత్కృతాంతుఁడన్
ఖ్యాతమతంగయాజకుఁడఁ గౌశికుఁడన్; నను నీ వెఱుంగవో. ౨౪

రాజు—తాపసోత్తమా! ప్రసన్నుఁడ వగుము. ప్రసన్నుఁడవగుము. స్వామీ! నీ వీలాగున ననుకోఁ దగునా?

క. ము లేని కాటకమునం దటు జీవిక గన్నవాని, భూ
వహ ప్రతిగ్రహణవృత్తికిఁ జిత్తము రోయువాని, నో
కీరి! యాడిబకసంగరకంపిత జీవలోకునిన్
మహాస్తపోనిధిని నేల నెఱుంగనివాఁడు గల్గునే. ౨౫

భీరుజనార్తప్రలాపంబు నాలకించి యాలాగునఁ గావించితిని, స్వధర్మాక్షిప్తచేతసుం డనయి యెఱుంగనివాఁడ నయిన నన్ను క్షమియింపం దగు నని విన్నవించుకొను చున్నాను. మహానుభావ!

విశ్వా—ఏమీ! "స్వధర్మాక్షిప్తచేతసుండవా? దురాత్మా! చెప్పు చెప్పు. ఏదో నీ ధర్మము?

రాజు—మునికులోత్తమ! మనవి చేసికొనుచున్నాను. చిత్తగింపుము.

క. ఈయంగవలయు, రక్షణ । సేయంగనువలయు, రణము సేయఁగవలయుక్ ;
రాయలకు నిత్యధర్మం । బీయది యని పలికి రాదిఋషిమూర్ధన్యుల్. ౨౬

విశ్వా—ఏమీ! "ఈయంగవలయు" ఇత్యాది పద్యము పఠించుచున్నాఁడు.
జు—మ కేమి?

శ్వా—అట్లయినం జెప్పు—ఎవని కీయవలయు? ఎవ్వాని రక్షణ సేయవలయు? ఎ వ్వనితో రణము సేయవలయు?

రాజు—భగవానుఁడా! ఆలకింపుము.

విశ్వా—ఊఁ, మఱి చెప్పు.

—క. ఈవలయును సద్ద్విజులకుఁ, । గావవలె భయార్దితులఁ,బగఱతో రణముం
గావింపవలయు; నీయది । భావముదృఢపఱచుకొన్నపద్ధతినాకుక్. ౨౭

విశ్వా—మహాత్మా! నీ వట్లే దృఢపఱచుకొన్నపక్షమున మాకు విద్యాతపోమురూప- గా నే మయినఁ గొంచె కొనంగవలయు.

(సంతోషముతో) ఓహో! భగవానునిచే వైవస్వతవంశ మనుగృహీతము ... ! స్వామీ! ప్రసాదింపుము ప్రసాదింపుము.

...వర సత్కరించుటకు దిన్నగ, లోకము లన్ని చాల విం
ల నేమి యుండు? బిడియం బగు నాయఖిలంబు నిత్తు నా
... విబుధాగ్రణీ! యయిన నోపినయీవి ప్రతిగ్రహింపు మీ
వలయ బు సర్వధనపూర్ణ మశేషము నీ కొసంగితిక్. ౨౮

ర్యముతో తనలో) కానీ నే నీలాగు చేసెదను. (ప్రకాశముగా) ...
... ! స్వస్తి. సరియేగాని యదక్షిణపుదాన మందురు. కావున దక్షిణ కూడ నిప్ప లయును.

సిగ్గుపడుచుఁ దనలో) ఈయెడఁ జేయఁదగిన దేమి? (చాలఁగ నా ...
వ్యం... ఖముతో) కానీ. ఈలాగునఁ జేసెదను. (ప్రకాశముగా) ఓమహాభా

క. గడియించి లక్షహేమము । లిడుకొనియెద దక్షిణగ ఋషీశ్వర మీకుఁ
దడ వనక కనికరంబున । గడు వొసఁగుఁడు నేఁడు మొదలుగా నెల నాకుఁ. ౨౯

విశ్వా—ఈ గడువు మాకు సమ్మతమే కాని పుడమిని విడిచి యెందుకడం గడియించి యొసంగవ్వలయు.

రాజు—(సాశంకముగాఁ దనలో) ఇందుకుం బ్రతివిధాన మేమి ? (ఆలోచించి హర్షముతో) ఓహొూహొూ ! ఎంతచక్కని ప్రతిక్రియ స్ఫురించినది. విశ్వేశ్వరపరిగ్రహం బయిన మహాక్షేత్రము గలదు గదా !

చ. తలఁచుచు వారణాసివసుధాతలభోగవిభిన్న భావముఁ
బలుకుదు రంతరిక్షమునపట్టణ మంచును దానిఁ గోవిదుల్ ;
దెలియుదు రాగమార్థచరదృష్టిఁ గచాగ్రసహస్రభాగ సూ
క్ష్మలవతులాంతరాళమును సంయమివర్యులు శ్రద్ధధానులై. ౩౦

కాఁబట్టి యీయనదక్షిణ నే నం దార్జించి యిచ్చెదను. (ప్రకాశముగా) స్వామీ ! తమయాజ్ఞకు బద్ధుండను.
(ఆభరణములను దీసి) మహాత్మ !

ఉ. ఈయఖిలంబు లైనసిరు లీవసుధావలయం బశేష మీ
యాయుధముల్ సమస్తము, ధరాధిపలాంఛన మీకిరీటముఁ
మీయవి ; నే నిదే మరల మీమృదులాంఘ్రుల కప్పగించితిం
జూ, యమివర్య ! సాదరపుఁజూపున వీని ననుగ్రహింపరే. ౩౧

(పాదములం బడి లేచి సంతసముతోఁ దనలో) ఆహా ! ఆయాసభూయిష్ఠం బయిన నదృష్టవశంబున రాజ్యభార మిప్పుడు నాకు సఫల మయినది.

ఆ.వె. ఎడఁదన్నేది పెద్దపిదు గనుకొంటినో । యట్టిగాధితనయు నాగ్రహంబు
చల్లచల్ల జాజి జాజిపూవులదండ । యగుచు నాదుశిరమునందుఁ బడియె. ౩౨

(దోసిలిపట్టి) భగవతీ ! వసుంధర ! ఇదిగో ! నిన్ను వీడుకొనుచున్నాను.

వె. దేవి ! లోకధాత్రి ! వైవస్వతులు నృపుల్ । వీరకీర్తి నేలినారు నిన్ను;
నరిదిపాత్రమునకు మరగి నే విడితి; నా । యేకదోష మిది సహింపవలయు, ౩౩

ఇఁక నేను త్వరితముగా నయోధ్యకుఁ బోయి కౌశికప్రతిశ్రుతంబును సంపూర్ణ పఱి దక్షిణోపార్జనంబునకయి వారాణసికేగెదను.

(ప్ర- -ముగా) మహానుభావ ! తమ రిప్పు డయోధ్యకు విజయంచేసి నన్నుఁ గృతకృత్యునిం గావించి దక్షిణాసంపాదనంబున కనుమతియిచ్చి యంపవలయు.

విశ్వా—(ఆశ్చర్యముతోఁ దనలో) అహో! ఈదురాత్ముని మనస్థైర్యము! ఏమీ వీనిమహానుభావత్వము! ఆ! దురాత్మ! అచిరకాలముననే నీబింకము నేను వీక్షించెదను.

ఉ. ఓరిమదాంధ! యెందనుక నుజ్జ్వలరాజ్యవిభూతికిం బలెర
దోరపుసత్యసంపదకుఁ దోడన పాసినవానిఁగాఁగఁ గ
న్నార నినుం గనంబడయ నందనుకన్ భవదీయ దుర్నయో
దారత బగ్గుబగ్గను మదాగ్రహ మాఱదురా దురాత్మకా. 3

(ప్రకాశముగా) రాజా! అలాగే కానీ. ఏమి దోషము.

(నిష్క్రమించుచున్నారు.)

గద్య. ఇది శ్రీపరమేశ్వరవరప్రసాదలబ్ధసరసకవితాధురంధర వడ్డాది సాధువంశక్షీరాకరరాకాసుధాకరాచ్చనామాత్యపౌత్ర హారితసగోత్ర పవిత్రగుణకదంబలక్ష్మాంబాగర్భశుక్తిముక్తాఫల సూరపరాజప్రధాన తనూభవ విబుధవిధేయ సుబ్బరాయ నామాంధ్రీకృతంబగు చండకౌశికనాటకంబునందు ద్వితీయాంకము.

తృతీయాంకము.

(బీభత్స వేషముతోఁ బాపపురుషుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

(...ముగా నడుచుచుఁ బెద్దనవ్వునవ్వి తనలో)

...ధురుండ నతి। క్షారవియోగాధిశుగ్రుజామధ్యుఁడ నా

...బాధా। దారుణపరిణాముఁడను గదా పాపుం... ౧

(...నా భయపడి తొలఁగి) కట్టా! ...ంత్త నయిన ఎల్లగాని యీ ల్లి కాటిపట్టుయి నాదుంపదెంపినది. నన్నుఁ గుంతేర్చినది. ప్రవేశముటూటయు ఎం డఁగాఁ దుట్టతుదకుఁ గన్నెత్తి దీనిఁ దేఱి చూడ నయినఁ జాలకున్నాఁడ. అమ్మా నే నేమి చేయుదు? (ఆలోచించి) కానీ నే నిక్కడ నేకతంబ యుండి జన్మాంతర సంచితుని నన్ను విడిచి యిందుఁ బ్రవేశించిన జనులను దిరిగి వచ్చునప్పుడు వెన్నంటెదను.

(తెరలో)

చ. అపుడల శంఖుపాద జలజాంకన మాయన కంతపేరిమ మా
శివకును బుత్రవత్సలత, సిద్ధతపం బతనుశ్రుతంబు నా

కివి యిటు లున్నఁ గీల్నరము లెమ్ములుఁ దోలున మూయఁబడ్డ జీ
ర్ణవపు విదే మలంఘ్య పరిణామము ప్రాక్కృత కర్మ మేరికిన్. ౨

(సావష్టంభముగా) ఆ! అది యాలాగే గదా! * (విస్మయముతో) ఎవఁడురా యిక్కడ మాటలాడుచున్నాఁడు. (తెరవంకఁ జూచి) ఓహో! భగవానుఁడయిన విషమలోచనుని యాసన్నపరిచారకుఁడు భృంగీశ్వరుఁ డిదిగో నీలాగున వచ్చుచున్నాఁడు. నేను త్వరితముగా నవ్వలకుం బోయెదను.

(నిష్క్రమించుచున్నాఁడు.)

(తరువాత భృంగీశ్వరుఁడు ప్రవేశించుచున్నాఁడు)

భృంగి—(అవుదల శంభు'పాదేత్యాది పఠించి యాలోచించి) దీని కన్యథాత్వంబు గలదా? రాజర్షియయిన హరిశ్చంద్రునకును దశావిపర్యయము ప్రాప్తమయినట్లు దేవర దేవేరికిం దెలియఁబఱిచెను.

ఉ. ఆనతి యిచ్చుచో నధిపునద్భుతసైనచరిత్రఁ, జిక్లైనె
మ్మె నిడువెంద్రుకల్ పొడమి మేఁగినబూదియ శూలికిం; దదీ
యానన మాచలద్భ్రునయనాంబురుహత్రయమయ్యె; మౌళియున్
బూనినపూపరేవెలుఁగుఁబూ వసియాడఁ జలించె మాటికిన్. ౩

ఇప్పు డాచక్రవర్తి యిటకు రాఁగలఁ డని దేవీసహితము భగవానుఁడు ఫాలలోచనుఁడు పర్యుత్సుకుఁడయి యున్నవాఁడు. నేనును శీఘ్రముగా భగవదారాధనము నిర్వర్తించుకొని యావేడుకఁ జూడ సిద్ధముగా నుండెదను. (నిష్క్రమించుచున్నాఁడు)

(తరువాత విచారముతో రాజు ప్రవేశించుచున్నాఁడు)

ఉ. ప్రీతిని మౌని కిచ్చి పృథివిం దనివిం గనుమానసం బని
ర్యాతితదక్షిణం దలఁచి వ్యాకుల మయ్యెడు; నాకు నార్జనం
బాతనిరాజ్యమందుఁ దగనందునఁ దజ్ఞులు ధాత్రి నాని నై
పాతకహారియౌ శివనివాసముఁ జేరుదుఁ గాశికాపురిన్. ౪

(చింతను నటించి నిట్టూర్పు విడిచి) అక్కటా! ఎంతకష్ట మెంతకష్టము!

మ. అవశిష్టంబు త్రయంబు త్యాగమున కీయాలుం గుమారుండు మే
ధిన్ లే దిఁకఁ, గ్రోధి గాధిసుతుఁ డత్యాజ్యంబు సత్యంబు, భూ
జస్వోపహతంబు గాన విడ నైతిం గాదయో! జీవ మే
మి - నర్పంగను బాలువోదు మది కేమేలన్ దిశల్ శూన్యముల్. ౫

(ముం... చూచి సంతోషముతో) ఓహోహో! ఇదిగో. వారణాసి. తల్లీ! వారా

ణసి ! నమస్కరించుచున్నాను. (ఆలోచించి యాశ్చర్యముతో)

చ. తపముల బ్రహ్మచర్యముల దాంతిశమానశనశ్రుతంబులన్
తపితతముల్ వరింతు రెది సన్యసనంబుల బ్రహ్మనిష్ఠు ల
ట్టిపరమతారకంబు శివుఁడే యుపదేశ మొసంగుఁ బ్రాణికిన్
వపువుఁ దొరంగుచో నిటఁ బునర్జననం బిఁక లేక యుండఁగన్. ౬

చ. సడలనిచావుపుట్టువులనం కెల యాడును బ్రాణికిచ్చటన్ ;
మృడునికరంబునుండి పడియెన్ మును బ్రహ్మశిరంబు నీడ ; ని
య్యెడ నవిముక్తుఁ డై యభవుఁ డేనముఁ బాసి వసించు జాయతో ;
విడువఁడు దీని నెప్పుడును ; వే ఱొక టింతటిక్షేత్ర మున్నదే ? ౭

నిం దేయుపాయంబున మునిఋణంబునకుఁ బాయఁగలవాఁడ (విచారముతో)

మ. ధనదుం గెల్చి గ్రహింతునో ధనము, శ్రీ త్యక్తంబు నా కేల గె
ల్పను వా యాచన జన్నిగట్లకది చేయర్ దీనతన్ క్షత్రియుల్ ;
నమూలంబు బెహరి మున్న దది పేదన్ సాగునే నాకు ? నే
~కిం గాల మపేక్షణీయ మది యొర్వన్ దైవయోగంబునన్. ౮

య్ ! మందభాగ్యుఁడను నే నేమి చేయుదును ? (ఆలోచించి సంతోషముతో)

ఒహొహొ ! దొడ్డయుపాయము తోఁచినది. నే ~

~ ని న~ ~ న । త్యము~ను ; నదుపా

యమ~న నది ప్రోవమి ని । క్కము~గ లోకద్వయము~ గావమి గాదే ? ౯

ంభముగా) కుఱ్ఱవాఁడు లోహితాస్యుఁడు వెనుకఁజిక్కఁగావానికొఱకుఁ బ~

దీర్ఘాధ్వవిశ్రాంత యగుదేవి నన్ను నింకను గలసికొన లేదు. ఆమె ~

~ నను సత్వరముగాఁ బోయి నాకోరిక తీర్చుకొనియెదను. (పైకిఁ జూచి

అబ్బో ! అప్పుడే ప్రొద్దునెత్తిమీఁదికి వచ్చినదే.

ఉ. చండకరుండు కౌశికునిచందమునం దపియించుఁ దీవ్రమై ;
మండెడుఁ దెర్వు నామనసుమాదిరి ; దైవవశంబునం గటా !
యెండను మాఁడిమాఁడి కృశియించినదేవియుఁ బోలె భూమిరు
ట్షండముక్రిందికిం జనియె ఛాయయు నీయెడ మెల్లమెల్లగన్. ౧౦

కాఁబట్టి యిప్పుడు గడువునకు—గాదు కాదు—హరిశ్చంద్రునకే, యవ ~సన్నమై

నది. హా ! మందభాగ్యుఁడను నేను నశించితిని గదా ! (భూమిమీఁ~ బడి తిరి~ లే

చి దుఃఖముతో) ఓరిదురాత్మ ! హరిశ్చంద్రహతక !

తే. గీ. మున్ను గా బ్రాహ్మణున కియ్యకొన్నయట్టి । దక్షిణను నీక బ్రహ్మస్వదగ్ధుఁడవును
సత్యచలితుండ వగుచు నేచాయ కీవు। సురుఁగువాఁడవురా యోరిపరమ శఠుఁడ.

నే నిప్పు డంగడివీథికిం బోయి ప్రకృత మనుసరించెదను. ఇంతకు నమ్మహాముని వచ్చి
యుండ న్లోపును. (త్వరితముగా నడచి యేకాంతమున నున్నాఁడు)

(తరువాతఁ గోపముతో విశ్వామిత్రుఁడు ప్రవేశించుచున్నాఁడు)

విశ్వా—(తనలో)

చ. కరగత లైనవిద్యలవిఘాతముచేతఁ బ్రవృద్ధ మై మదీ
యరుష, శఠుండువానివినయాన్వితవృత్తి నిరుద్ధ మౌచు, లో
దరికొను నెండుఁ ...ఁ దగ్ధయి మండుదవంబు, పైపయిం
గురిసెడువానలం డిడయుకోనను బోలె ననుం దహించెడున్. ౧౨

(కోపముతో) దురాత్మ ! హరిశ్చంద్రహతక !

ఉ. ఓరిమదాంధ ! యెందనుక నుజ్జ్వలరాజ్యవిభూతికిం బలెం
దోరపు సత్యసంపదకుఁ దోడన పాసినవానిఁ గాఁగఁ గ
న్నార నినుం గనం బడయ, నందనుకన్ భవదీయదుర్నయో
దారత బగ్గుబ గ్గనుమదాగ్రహ మాఱదురా దురాత్మకా. ౧౩

(చూచి విస్మయముతో) ఏమీ ! యిదిగో దురాత్ముఁడు—పోనీ మహాత్ముఁడే—వీఁ
డు వచ్చినాఁడే. సమీపించెదను.

(అట్లుచేసి క్రోధముతోఁ బ్రకాశముగా) అవురా ! యేమిది ! మాదక్షిణాసువర్ణము లి
ప్పటికి నీయ కున్నాఁడవు !

రాజు—(సంభ్రమముతో) ఓహో ! భగవానుఁడు కౌశికుఁడే. స్వామీ ! యభివాద
నము చేయుచున్నాఁడను.

విశ్వా—ఛీ ! యనార్య ! నీ విప్పుడును మమ్ము శుష్కప్రియములతో వంచింప నెంచు
చున్నావురా ?

రాజు—(చెవులు మూసికొని) స్వామీ ! శాంతింపుశాంతింపుఁడు.

విశ్వా—(క్రోధము నభినయించుచు) ఛీఛీ ! దురాత్మ ! అలీకదానసంభావనాప్రఖ్యాపి
తమిథ్యాపౌరుషప్రపంచ ! ఉండుండు.

చ. నెలయును నిండినం గడువు నీ విడ వింకను మాదుదక్షిణన్ ;
వలవనిశుష్కపున్మధురవాక్కులతో నిటు డాయు చుంద వో
పలువ ! ప్రలంభితం బయిన పైకము నీయమి నగ్గి యిచ్చు మ
ద్వలితక్ష ... ఘోరతరశాపము నీపయి నిప్పుడే పడున్. ౧౪

రాజు—(సంభ్రమముతోఁబాదములమీఁదఁ బడి) స్వామీ! శాంతింపుశాంతింపుఁడు.

క. తాపసవర! మీదక్షిణఁ । బ్రాపింపర యేని ప్రొద్దు వడకుండంగన్
శాపార్హుఁడో యీమనుజుఁడు । వ్యాపాదార్హుండో మీకు స్వాధీనుఁ డటన్. ౧౪

కావునఁ బ్రసన్నుల రయి వణిగ్వీధికిం బోవుదము రండు.

విశ్వా—(శాపజల ముపసంహరించి) కానీ, అక్కడకేపోయియిమ్ము. ఇంతలో నేనను ద్వితీయస్నానము నిర్వర్తించుకొని వచ్చెదను. (నిష్క్రమించుచున్నాఁడు)

రాజు—(నిర్వేదించుచుఁ దనలో)

క. పరిణామదారుణం బిహ । పరభయకారణము ఋణము ప్రాణుల కిస్సీ
పరికుపితధనికముఖముం । దరిసింపనినరుఁడొకండె ధన్యుఁడు పుడమిన్. ౧౫

(నడచి సంతోషముతో) ఓహో! యిదిగో! వణిగ్వీధి (శిరమునఁదృణ ముంచుకొని ధైర్యముతో) ఓహో! సాధులార!

క. ఒదవి యొకానొకయక్కఱ । యది దీఱుచునట్టివేఱుపాయము లేకే
దె లశుహోమములకుం । గొదుకక యీదేహ మమ్ముకొనుచున్నాఁడన్. ౧౬

...లారా! కొనుండి నన్నుఁ గొనుండి. (ఆకాశమున) ఏ మనియెదరు? ఎందు దారుణకర్మము నారంభించితి వందురా? న న్నిట్లు మీరేల నిర్బంధించెదరు? జీ... ...క మతివిచిత్రము గదా! (వేఱొకచోటి కేగి "ఒదవియొకానొక" అనుప ద్యము చదివి యాకాశమున) ఏమనియెదరు? "నీశక్తియేమి? పని యేమి? ...న మేమి?" యని యడుగుచున్నారా? (చిఱునవ్వుతో)

క. దేవర యేపని వెట్టినఁ । గావించెడువాఁడ నౌను గా దనకమదిన్
సేవకునకు దొరయానతి । యావంతయు మీఱమియకదా సుగుణ మగున్. ౧౭

(ఆలకించి) ఏ మనుచున్నారు? నీవు వెల యెక్కుడుగాఁ జెప్పినాఁడవు. కాఁబట్టి ఱి యొకబేరము చెప్పు మందురా? (ఖేదముతో) ఓసాధులార! మేము క్షత్రి లము. మరలమరల బేరములుచెప్పుట యెఱుంగము. మీరు వెడలి పొండు. (వేఱొక చోటి కేగి "ఒదవి యొకానొక" అనుపద్యము చదువుచున్నాఁడు.)

(తెరలో) ఆర్యపుత్ర! ఆత్మంభరుండవు గాకుము. అట్లు నీతో సుఖంబునఁ బాలిదాన నైననన్ను మందభాగినిం జేసి నేఁడు సంవిభాగపరాఙ్ముఖుండ వగుట పా... గాదు. నాథా! ప్రసన్నుండ వయి నన్నే యీకార్యమునకు నియోగింపుము. నీ... మి ప్పుడు నయితము నెప్పటిదే గదా!

రాజు—(వైలక్ష్యముతో) అయ్యో! దేవి వచ్చినదే, సాశోరిక సెలవేటినది కాదు.

(తరువాత బాలకానుగమ్యమాన యయి వైక్లబ్యము నటించుచు శైబ్య ప్రవేశించుచున్నది.)

శైబ్య—(సకరుణముగా నార్యపుత్రేత్యాది పఠించుచు మెల్లగానడచి) ఆర్యులారా! సమయదాసినిగా న న్నందలినగము వెలకు విలుచుకొనుఁడు.

బాలకుఁడు—ఆర్యులారా! నన్నుఁ గూడ విలుచుకొనుఁడు.

రాజు—(వేఁడినిట్టూర్పు పుచ్చి తనలో) అన్నా! యెంతకష్ట మెంతకష్టము!

మ. చతురంభోధిపరీతభూతలమహాసామ్రాజ్యముఁ వీడితిఁ;
హితులం బాసితి నశ్రుదీనముఖులఁ; నే నూఅడింపం బ్రజఁ;
సతి పుత్రుం డిపు డమ్ముకోఁ దము నిటుల్ సైరించి చూతుం; గటా!
శతధా వ్రియ్యదు గుండె, ధాత యిది వజ్రానఁ వినిర్మించెనో.   ౧౮

శైబ్య—(బయ లాలకించి) ఆర్యులారా! యే మనెదరు? సమయ మే మ ? పర పురుషపర్యుపాసనంబును, బరోచ్ఛిష్టభోజనంబును బరిహరించి మఱి యేకార్య నవ జేయుదానను. ఇదియే నాదుసమయము. (మరలఁ జెవి యొగ్గి) ఏ మని రు? ఈసమయమున కొడంబడి ని న్నెవఁడు కొనునందురా? అట్లయినచో ఋ ర నుగ్రహించి వెడలి పొండు. ఒనముతో మీ కేమిప్రయోజనము? ఎవ్వఁ డేని దీ- జనానుకంపి యగుభూనిలింపుఁడు సాధుశిఖామణి నన్నుఁ గొనఁగలఁడు.

(తరువాత నుపాధ్యాయుఁడును వటుఁడును బ్రవేశించుచున్నారు.)

ఉపా—వత్స! కౌండిన్య! నిజముగా నంగడివీధిని దాసి విక ంపఁ బడుచున్నదా

వటు—గురువుగారితో నే నసత్యము మనవిచేయుదునా?

ఉపా—అట్లయిన నక్కడకే పోవుదము.

వటు—చిత్తము. గురువరా! ఇటువిచ్చేయుఁ డిటువిచ్చేయుఁడు.

ఉపా—(నడచి చూచి యాశ్చర్యముతో) ఓహో! యంగడివీధి యెంతరమణీయ గా నున్నది!

మ. పసిఁడిఁ మేరువసుంధరఁ, మణులచేఁ బాథోధివేలఁ, నవా
బ్దనమానోన్మదసామజచ్ఛటల వింధ్యశ్రీ విడంబించుచుఁ,
వసనోత్పల్లవ యోచుఁ గల్పలతలేవఁ బార్థితార్థంబు ల
మూహాంబున కిచ్చునివ్విపణి బుద్ధిఁ లోలముఁ జేయదే.   ౧౯

స్వామీ! గురువర్య! అదిగో నక్కడ గుంపుగా నెందఱోజనులు గనఁబడుచు

న్నారే. అచ్ఛోట నది తప్పక యుండు నని నే నూహించుచున్నాను. (సమీపించి) అయ్యలారా! దారి దారి. ఓసరిల్లుఁ డోసరిల్లుఁడు.

ఉపా—ఓహో! యేమీ యీసమ్మర్దము!

శైబ్య—(వైక్లబ్యముతో) ఆర్యులారా! సమయదాసినిగా నన్నుందలిసకము వెలకు విలుచుకొనుఁడు. (మరల ననుచున్నది)

బాల—ఆర్యులారా! నన్నును నన్నును.

ఉపా—(చూచి యాశ్చర్యముతోఁ దనలో) ఏమీ! యీమెయే యదా? (ప్రకాశముగా) అమ్మ! యేమి నీసమయము?

శైబ్య—బ్రాహ్మణోత్తమ! పరపురుషపర్యుపాసనంబును, బరోచ్ఛిష్టభోజనంబును బరిహరించి మఱి యేకార్య మయినను జేయుదానను.

బాల—సాధుబ్రాహ్మణా! నన్నును నన్నును.

ఉపా—(హర్షముతో) నీసమయ మిది యనుకూలముగా నున్నది. ఈనియమము తోడనే నీవు మాయింట నివసింపుము. నాభార్య యగ్నిపరిచర్యాపరాధీనత్వమున గృహకృత్యనిర్వహణమునకుం జాల కున్నది. ఇదిగో! ధనంబుఁ బుచ్చుకొనుము.

శైబ్య—(సంతోషముతో) చిత్తము. భూసురోత్తమ! నే ననుగ్రహింపఁబడినదానను.

ఉపా—(తడవుగఁ దేఱిపాఱఁజూచి విస్మయముతోఁ దనలో)

ఉ. మేలిమిసుంగు మూర్ధమున, మేకొనుసాజపుసిగ్గు మోమునన్,
గాళులవ్రేళ్ళఁ జూపుగుటె, నడ్పుల మంథరభావ ముక్తులన్
జాలఁగఁ గోమలత్వమును జారిమముఁ మితభావ మిన్నియుం
బోలిచి చూడ నీమెఱుఁగుఁబోఁడి కులీనగ నాకుఁ దోఁచెడున్. ౨౧

(విచారముతోఁ దనలో) ఇట్టియాకృతివిశేషమున కింతటిదురవస్థ రావలసినది దు. ఏమికారణమున నీమె కీదుర్దశ ప్రాప్తించినది చెపుమా? (ప్రకాశముగా) బోటి నీపెనిమిటి బ్రతికి యున్నాఁడా?

శైబ్య—(తలతో సంజ్ఞచేయుచున్నది.)

రాజు—(నిట్టూర్పు విడిచి తనలో) హా! యేమిబ్రతుకు! బ్రతికియున్నవానిభార్యఁ యిట్టియవస్థాంతరము?

ఉపా—ఇప్పు డతఁడు నీదగ్గఱ నున్నాఁడా?

శైబ్య—(కన్నీళ్ళతో రాజును జూచుచున్నది)

ఉపా—(చూచి విస్మయముతో) ఇతఁడీమెభర్తయా? (తడవుగఁ దేఱి చూచి ఖేదముతోఁ దనలో)

శా. మూఁపుల్ గోపతిమూఁపురంబులు, భుజంబుల్ మత్తవేదండశుం
డాపీనాయతముల్, విశాల మురముక్, హా! లోకరక్షార్హ మీ
రూపం బేమి? కిరీటయోగ్యశిర మారోహించు టేమీ తృణం
బాపాదింపఁడు వేని కేసెరగు వామారంభుఁ డౌ ధాత తాక్. ౨౧

(సమీపించి కన్నీళ్ళతోఁ బ్రకాశముగా) ఓయిమహాత్మ! నీవు స్వదుఃఖమున నన్నుం జాలివానిఁగాఁ జేసికోఁ దగును. నీయీప్రయత్న మెందునిమిత్తమో నాకుఁ దెలియఁబఱుపుము.

రాజు—(ఆలోచించి వైక్లబ్యముతోఁ దనలో) ఈసాధుజనునివచన మన్యథాకరించుట యుక్తము గాదు. (ప్రకాశముగా) సాధువర్యా! విస్తరించి చెప్పుటకు దేశకాలము లనుకూలములు గావు. సంక్షేపించి వినిపించెదఁ జిత్తగింపుము. బ్రహ్మస్వపీడితుండ నయి నే నీప్రయత్నముఁ జేయుచున్నాను. ఇఁక నన్నేమియుఁ జెప్పు మని నిర్బంధింపకుము.

ఉపా—అయ్యా! అట్లయిన నీకుఁ గావలసినధనము నే నిచ్చెదఁ బ్రతిగ్రహింపుము.

రాజు—(చెవులు మూసికొని) ఓహో సాధువర్య! నీ వన్నది ప్రథమవర్ణవృత్తి. మాబోఁటుల కది నిషిద్ధము గదా! నీవు నన్నుఁ గనికరించితి వేని దానిని మూల్యసంబంధమున ననుగ్రహింపుము.

శైబ్య—(తొందరగా సమీపించి వినయముతో నంజలిపట్టి) ఆర్య! ఆర్య! ముందుగ బేర మాడిననన్ను నిరాకరించుట నీకుఁ దగదు. నేను నీపాలఁ బడితిని. నన్ననుగ్రహింపుము.

ఉపా—(కన్నీళ్ళతో) ఓ సౌభాగ్యవతి!

ఆ. వె. ఏను దెచ్చి యున్నహేమంబు లరలక్ష,
యీధనంబు మీకు నిద్దఱకును;
యుక్త మెట్టు లట్టు లూనరింపఁగాఁ దగు
నరసికొని పరస్పరానుమతిని. ౨౨

(సొమ్మునిచ్చుచున్నాఁడు)

పుచ్చుకొని సంతోషముతో) అదృష్టవశమునఁనార్యపుత్రునిప్రతిజ్ఞాభర మరపా... తగ్గినది. నే నిప్పుడు కృతార్థురాల నయితిని.

—(తనలో) ఇప్పు డీదంపతులదుఃఖము నేను జూచి సహింపఁజాలను. (వెళ్ళఁబోవుచున్నాఁడు.)

శైబ్య—బ్రాహ్మణోత్తమా! ముహూర్తమాత్ర మ్ముండుము. ఆర్యపుత్రుని మో మొక్కమాఱు కన్నులనిండఁ జూచుకొని వచ్చెదను.

ఉపా—ఇదిగో నీకౌండిన్యుఁ డుండును. (నిష్క్రమించుచున్నాఁడు)

శైబ్య—(రాజుబట్టను సొమ్ము మూట గట్టి) ఆర్యపుత్ర! న న్నీద్విజవరునికి దాసినగా ననుమతింప వేఁడుచున్నాను.

రాజు—(దుఃఖముతో) దేవీ! దైవమే యనుమతించెను. (ఆకాశముఁజూచుచు నిందాసహితముగాఁ దనలో) అయ్యో! హతవిధీ!

గీ. పట్టమహిషిగఁ జేసినపరమసాధ్వి
దాసిగఁ బంపు చుంటివి పరునియింటి
కకట! యిది మౌళి నున్నమానికముఁ దీసి
పాదభూషణ మొనరించుభంగి కాదె? ౨౩

...యు జాలిగా) హా! యెంతకష్టము.

దేవ భూపదల కర్గము సేయుట మందబుద్ధి నై
జూలి నీకరణి నంగడికిం గొనితెచ్చి యమ్మఁగాఁ
జాల నిజాన్వయం బపయశంబును బొందె నటన్నకుందునన్
హాళియు నమ్రమూర్తి మలినీకృతవక్త్రుఁడు నయ్యె నయ్యయో. ౨

(ధైర్యము తెచ్చుకొని ప్రకాశముగా) ప్రియురాలా!

ఉ. సేవ లొనర్చు భక్తిని సశిష్యన కాద్విజవంశమౌళికిన్;
నీవు తదీయజాయకును నెమ్మని జేయు మహోపచారముల్;
పావని! కావునీయొడలఁ బ్రాణము లేమఱి కేదు మర్భకున్;
దైవము శాసనంబు నవతంసము సేయక త్రోయ వచ్చునే? ౨౫

శైబ్య—ఆర్యపుత్ర! దేవరయాదేశమెట్టు లట్లు నడచుకొనియెదను. (వెళ్ళఁబోవుచు రాజును జూచి దుఃఖించుచున్నది.)

వటు—రావమ్మా రావమ్మా! ఉపాధ్యాయులు దూరము వెళ్ళినారు.

శైబ్య—(అనునయముతో) నాయనా! ముహూర్తమాత్రము న న్ననుమతింపుము. ఆర్యపుత్రుని మో మొక్కమాఱు కన్నులారఁ జూచి వచ్చెదను.

రాజు—(దుఃఖించుచు) ప్రియురాలా! నీవు దుఃఖము మానుము. బ్రాహ్మణోత్తముఁ డున్నాఁడు గదా!

శైబ్య—(రాజును జూచుచు మెల్లగా నడచుచున్నది)

బాల—బాబయ్యగారూ! అమ్మయెక్కడకు వెళ్ళుచున్నది?

రాజు—(ఖేదముతో) * నాయనా! యెక్కడదాసి గావలసియున్నదో యక్కడకు.

బాల—ఓరీవటుగ! మాయమ్మ నెక్కడకుఁ దీసికొని పోయెదవురా?

వటు—(కోపముతో) ఛీ! పోరా యావలికి గర్భదాన! (గెంటి క్రిందఁబడఁ ద్రోయుచున్నాఁడు)

బాల—(~విలువిలుపుతోఁ దల్లిదండ్రులఁ జూచుచున్నాఁడు)

ఇద్దఱు—(కన్నీళ్ళతో బిడ్డను జూచుచున్నారు)

రాజు—అయ్యా! బ్రాహ్మణ! శైశవ మనపరాద్ధము గదా! నీ వీలాగున వానిని ద్రోయ వచ్చునా? (పిల్లవానిని లేవనెత్తి శిరము మూర్కొని కౌఁగిలించుకొని దుఃఖముతో)

మ. అదరం గ్రోధవశంబునం బెదవి, యన్నా! యేల గన్గొందు నా
వదనం బేను దయావిహీనుఁడ మహాపాపుండ, నాకన్న శ్వా
పద మైనన్ నలుసంతమే లది దలంపన్ మానినం గూనలన్,
గదురం జేయును బెంటిచోట నయినం గాఢానురాగం బెదన్. ౪౬

నాయనా! నేను బరమచండాలుఁడను. న న్నేల యనుసరించెదవు? మీయమ్మతోడం బొమ్ము. (దుఃఖించుచున్నాఁడు)

శైబ్య—ఆర్యపుత్ర! అదృష్టహీనురాల నగు నా నిమిత్తము దుఃఖపడుచు మహర్షి కార్యము నేమఱియెదరు సుండీ. (పిల్లవానిని దీసికొని నడచుచున్నది)

(తరువాత విశ్వామిత్రుఁడు ప్రవేశించుచున్నాఁడు)

విశ్వా—ఆ! యేమిది! మాదక్షిణాసువర్ణము లిప్పటికిని ముట్టవయ్యెను.

— (విని సంభ్రమముతో సమీపించి) స్వామీ! ఇప్పుడు సగమిచ్చెదఁ బుచ్చు

విశ్వా— ... క్ష! సగమే మొగముతో నిచ్చెద ననువాఁడవురా? నీవు నిజముగా ని ... కొంటివా, ప్రతిశ్రుతమును నిశ్శేషముగా నిచ్చివేయుము.

(తెరలో)

క. ఏల తపం బేలవ్రతం
 బేల బహుశ్రుతము గాల్ప నే యిన్ని యిసీ
 యీలీల హరిశ్చంద్రుని
 జాలిం బెట్టెదవు నీవు సద్విప్రుఁడవే ? ౨౭

విశ్వా—(విని క్రోధముతో) ఎవండ్రు రావీండ్రు ? న న్నిట్టియని గర్హించుచున్నారు. (పైకిఁ జూచి) అహో ! ఏమీ ! విమానచారులు విశ్వేదేవులా ? (కోపమును జూపుచుఁ గమండలుజలంబున వార్చి శాపవారిం గయికొని)

ఛీ ! అనాత్మజ్ఞులారా ! ఓరీ క్షుద్రక్షత్రియపక్షపాతులారా !

క. కాఁగలరు మీకు జన్మం
 బేగురకును క్షత్రయోని ; నిది గాకట్టుపై
 నూఁగుంబ్రాయమువారిం
 దాఁగెడపును ద్విజుఁడు ద్రోణతనయుఁడు మిమ్మున్. ౨౮

(మరలఁ బైకిఁ జూచి సంతోషముతో) ఓహోహో ! యిదిగో ! వీరు—

ఉ. మామకదృష్టిపాతభయమగ్నచలాచలఘంటికారవా
 క్రామితనాకసంస్ఖలితరత్నవిమానమునుండి యేపురుష్
 భూమిని బిట్టు గూలెదరు, బొమ్మిడికమ్ములు దూలుకో రథ
 క్షోమములందు, నూడిపడఁ గర్ణవిభూషలు, గ్రిందుగాఁ దలల్ ; ౨౯

రాజు—(పైకిఁ జూచి తనలో) ఓహోహో ! తపఃప్రభావము ! హరిశ్చంద్రుఁడు క్లేశ మొందుట యుక్తమే గదా ! (ప్రకాశముగా) స్వామీ ! ఋషివర్య ! మీర లన్యథా తలంపకుఁడు.

ఆ. వె. ధర్మపత్ని నమ్మి తనయుని నమ్మి కూ
 ర్చినధనమ్ము దీనిఁ జేకొనుండు
 మిగతస్వామ్ము గూడ మితిలోనఁ జేర్ప న
 న్నంత్యజునకు నైన నమ్ముకొందు. ౩౦

విశ్వా—(క్రోధముతో) ఆ ! కొంత యెందుకు ? అంతయు నిచ్చివేయుము.

రాజు—ఓసాధులారా ! "క. ఒదవి యొకానొకయక్కఱ
 యది దీఱుచు నట్టివేఱుపాయము లేశే

నిదె లక్ష హోమములకుం
గొదుకక యీదేహ మమ్మ్రకొనుచున్నాఁడన్."

(అనుపద్యము మరలఁ జదువుచున్నాఁడు.)
(తరువాతఁ జండాలవేషముతో సానుచరుండు ధర్ముఁడు ప్రవేశించుచున్నాఁడు)

ధర్మ—(తనలో)

చ. భువనములం దిరంబుగను బ్రోచెడువాఁడను నేను ; నన్నుఁ ద
ద్భువనయుతంబుగా నెపుడుఁ బ్రోచెడు నట్టిది సత్య మందు చేఁ
గువల...నాథుసత్యమును గొండొకశోధనముం బొనర్ప ని
...గాదె యీయధమజాతి పరిగ్రహణం బొనర్చితిన్. ౩౧

(తడవుగ నాలోచించి యాశ్చర్యముతో) ఆహా! నేను నాదివ్యదృష్టి నెంత వెదకినను రాజర్షి యగు హరిశ్చంద్రునికి సమానుఁడు గానఁబడ కున్నాఁడు! కానీ నే నతని యొద్దకే పోయెదను. (నడచి ప్రకాశముగా) ఓరీవేపిగాఁడ! వరాలజాలెము తీసికొని వచ్చినాఁ డవ్రా.

అనుచరుఁడు—ఓరిపెద్దా! నీ కిప్పుడు వరాలజాలె మెందుకురా. కల్లుగాని తాగెద వ్రా?

ధర్మ—అరే! నీ కెందుకురా నాతాగుడుజోలి?

రాజు—("క. ఒదవి యొకానొక యక్క—అ" అను పద్యమును "ఆ. వె. ఏను దె...యున్నహోమంబు లరలక్ష" తృ-అం-౨౨ వ పద్యమును జదివి, యంతటఁ జూచి దముతో)

అయ్యో! నే నెంతమందభాగ్యుఁడను! నన్నుఁ గొనుటకు నెవ్వరును జేర కున్నాహా! చచ్చితిఁ గదా! (మూర్ఛిల్లిపడుచున్నాఁడు)

ధర్మ—(విని చూచి తనలో) ఏ మిది? యీమహాసత్వుఁడు మూర్ఛి...—నీ. ఇట్లుచేసెదను. (సంభ్రమముతో సమీపించి ప్రకాశము...ఓం...లేరా నిన్ను కొనువాఁడను. ఇదిగో నీకుఁ గావలసినసొమ్ము పుచ్చుకొ...

రాజు—(హర్షముతో లేచి) ఓ సాధూ ఇటు తీసికొని రా... భద్ర! నీ వే నన్నుఁ గొనియెదవా?

ధర్మ—ఆ! నేనే నిన్ను గొనియెదను.

రాజు—అలా గైన నీ వెవ్వఁడవో చెప్పు.

ధర్మ—తే. గీ. ఒలికిమిట్టల కన్నింటి కొడయఁడనుర ;
నమ్మకపువాఁడర తలార్లనాయఁకులకుఁ ;
దలలు నఱికెడుమనికిపెత్తనము నాది ;
పెద్దమాలను వినుఁగోరి పేరుపడితి. ౩౨

రాజు—(తొందరగాఁ దొలఁగి కౌశికునిపాదములమీఁదఁ బడి) భగవానుఁడా ! అనుగ్రహింపుము. భగవానుఁడా ! అనుగ్రహింపుము.

క. మునినాయక నీకే సే
వనముం బొనరించి ఋణముఁ బాసెద నకటా
వినినది కనినది గా దీ
చెనంటిచండాలపాదసేవ మహాత్మా. ౩౩

విశ్వా—ఛీ ! మూర్ఖ ! తపస్వులు స్వయందాసులు గారా ? నీవు దాసుఁడ వయి మాకేమి చేసెదవు ?

రాజు—(అనునయముతో) స్వామీ ! తమయాజ్ఞచొప్పుననే ప్రవర్తించెదను.

విశ్వా—వినుండు వినుండు విశ్వేదేవులు. (హరిశ్చంద్రునితో) నే నాజ్ఞాపించినట్లు నీవు చేసెదవా ?

రాజు—తప్పక చేసెదను స్వామీ.

విశ్వా—అలాగైనపక్షమున నీవు వీనికే యమ్ముడు వోయి తత్క్షణము మాదక్షిణాసువర్ణము లిచ్చి వేయుము.

(…తోఁ దనలో) అయ్యో ! యేమి చేయుదును ? (ప్రకాశముగా) సా
(చండాలుని సమీపించి) ఓపెద్దమాల ! నీవు రూఢిగా నన్నుఁ గొనె
క—సమయమును మాత్రము చేయవలయును.

—న …మి సమ్మ్రయ ?

—విను.

వె. తిరిప మెత్తి తినుచుఁ దెరువుఁబేలికలను
గట్టుకొనుచు నెడము గలుగ నుండి
సామి ముదలవెట్టు సకలకార్యములను
గొంకు లేక సలిపి కొలుచువాఁడ.

ధర్మ—మంచిది. నే నీనమ్మెకు నొప్పుకొన్నాను. సొమ్మా లెత్తుకో. (సొమ్ముకు… దూరముగాఁ దొలఁగుచున్నాఁడు)

రాజు—(పుచ్చుకొని సంతోషముతో)

క. మునిచేతఁ దిట్టువడక
ప్పున్నుదీఱిచి సత్యవాక్యమునకుం బెడఁబా
యనివాఁడ నయిననాకీ
ననియమచండాలసేవ శ్లాఘ్యము గాదే. ౩౫

(విశ్వామిత్రునిఁ గూర్చి సానునయముగా) స్వామీ ! కౌశికమునీంద్ర ! మీ రీధన మశే షము ప్రతిగ్రహింపుఁడు.

విశ్వా—ఇచ్చె

రాజు—పుచ్చుకొండి స్వామీ !

విశ్వా—(పుచ్చుకొని తనలో) ఇంక నిర్బంధ మెందుకు ? కానీ పోయెదను. (సిగ్గుతో నట్లు చేయుచున్నాఁడు)

రాజు—(వినయముతో దోసిలి పట్టి) స్వామీ ! కాలవిలంబనముచేతఁ గావించిన నా యపరాధమును క్షమింపుఁ డని వేఁడుకొనుచున్నాను.

విశ్వా—క్షమించితిని. (నిష్క్రమించుచున్నాఁడు)

రాజు—(చండాలునిఁజేరి) ఓపెద్దమాల ! (అని యర్ధోక్తిని నోరుమూసి కొని) ఏలికా ! సేవకునకుఁ జేయవలసినపని యాజ్ఞాపింపుము.

ధర్మ—(సంతోషముతోఁ దనలో) ఆ ! నీ సేవకునకుఁ గననిదియు విననిదియు నైనపని నీ కాజ్ఞాపించెద నుండు. (ప్రకాశముగా) ఓరీ ! నీవు దక్కినపుఁగాటికిం బోయి యక్కడఁ బీనుంగులమీఁది గుడ్డలను దీయుచు రేయుం బవలు మేలుకోవలసినది. ఇదిగో నే నింటికిఁ బోవుచున్నాను.

రాజు—దేవర చిత్తము. (అందఱు నిష్క్రమించుచున్నారు)

గద్య. ఇది శ్రీపరమేశ్వరవరప్రసాదలబ్ధసరసకవితాధురంధర వడ్డాది సాధువంశక్షీరనీరాకరరాకాసుధాకరాచ్చనామాత్యపౌత్రహారితసగోత్రపవిత్రగుణకదంబలక్ష్మాంబాగర్భశుక్తిముక్తాఫల సూరపరాజప్రధానతనూభవ విబుధవిధేయ సుబ్బరాయనామధేయాంధ్రీకృతచండకౌశికనాటకంబునందుఁ దృతీయాంకము.

చండకౌశిక నాటకము.

చతుర్థాంకము.

(తరువాతఁజండాలు రిద్దఱు వెంబడింపఁగా విచారముతో రాజుప్రవేశించుచున్నాఁడు)

—ఓసరిల్లుండి బాబులారా! ఓసరిల్లుండి. మీ రంద ఱిక్కడ నేమి సూడ మూఁ నారు. వీనిని మేము తల గొట్టుటకుఁ దీసికొని పోము. (బయలాలకించి) బా లమనుచున్నారు? వీఁడెవ్వఁడు? ఎక్కడకుఁ గొనిపోయెద రందురా? విను బాబులార! ఈనిఱుపేద మాపబు వయినపెద్దమాలవద్ద నొద్దెసొమ్ముత్తె పుచ్చుకొ బానిసతనమునకుఁ గుదిరినాఁడు. అందుచేత వీని నిప్పుడు దక్కినపుటాలికి మిట్ట గావలి వెట్ట సెట్టుకొని పోవుచున్నాము.

రాజు—(నిట్టూర్పు పుచ్చి తనలో) అన్నన్నా! ఎంతకష్టము! ఉత్తరోత్తరదారు ణగుమద్వ్యసనపరంపరాపాతమునకు మేర లేకున్నది!

ఆ. వె. శ్వపచునొద్ద నాకు బానిసం బిప్పుడు,
వనతి ఘోర మైనవల్లకాడు,
పని శవాల మీఁదిపాఁతలు గొనుట, హా!
విధి క్షమింపఁ డిట్టివెతల నైె

... దుఃఖము పెక్కుదుఃఖములచేఁ జక్కఁబడు నందు రిది నిక్క
నిర్వ్యతునిన న్నిప్పు డెన్నిదుఃఖములు చుట్టుకొన్నవి.

నాటచే నిప్పు డనద లొప్రజలఁ ... ర్చి విచారపడుదు నొక్క
... స్వ్యంపునిధు లైనయాత్మబంధువులఁ గూరిచి యలందురుదు నొకొ
మాలి మిక్కిలి దీనభావము గాంచుసేవకాళి గుఱించి చింతిలుదునొ
టను దాసిపనులు సల్పెడుప్రాణవల్లభ గుఱియించి వందురుదునొ
యకట! నిసు వైనముద్దుగుఱ్ఱకు వగతునొ
యధమచండాలదాసత కలమరుదునొ
యన్నిదుఃఖంబులకు మూలమైననాదు
పాపజీవితమున కార్తిపా లగుదునొ.

(... ని నగినయించి ఖేదముతో)

చండా-
రాజు—
చ.
(వైక్లబ
ఆ.
యో.
ఉ.
చండా
రాజు-
ఉ.
)
ఎగి

త్రకున ప్పీఁగేడునాఁ డటుల్ వటుఁడు పోరా గర్భదాసా యటం
చకటా ! తోసినఁ దెళ్ళి యేడ్చుచుతునాస్యం బేను గన్గొంటిఁ ; బె
ద్దకఠోరవ్రణమట్లు నల్పేఁడుఁ దదంతశ్శల్య మెల్లప్పుడున్. 3

చండా—(ఓసరిల్లుండి యిత్యాది మరల ననుచున్నారు.)

రాజు—(ఆలోచించి ఖేదముతోఁ దనలో) ఇప్పుడు న న్నిది యెంత వేధించుచున్నది!

చ. పద మని యొక్కవంక గురుభక్తిని శిష్యుఁడు వేగిరింపఁగాఁ
బదహతిఁ ద్రెళ్ళి యొ ... ఁ ... చుఁ గొంగులాగఁగా,
నదిమినకొద్దిఁ బె ల్లుబు ... గూరు నన్
వదలనిబీదచూపు, బలవంతము, కాంత మ... నెట్టకేన్. ౪

(వైక్లబ్యముతో) హా ! దేవి !

ఆ. వె. తరణిగోత్రమునకుఁ దగినకోడల వైన
నదమలేందువంశజాత వైన
నాతి ! భూతిరాశి నేతియాహుతి వడ్డ
లీల నేల నాకు నాల వైతి ?

అయ్యో ! రాజపుత్రి !

ఉ. పూవులతోఁటలోపలను బూచినకొవ్విరవాజులం గటా !
సేవళముల్ రచించుచును నీవు గడున్ మిసిమింతురాల వౌ
దేవగ నాచరింతో యిపు డెప్పుడుఁ జేసి యెఱుంగనట్టి...
ఖావహదాసికానముదయార్ద్ర కఠోరనికృష్టకర్మముల్.

చండా—అరే ! దక్కినపుమసన మిక్కడ దగ్గఱనే యున్నది. దబ్బున రారా.

రాజు—(చూచి ధీరముగా) ఓహో ! మహాశ్మశానమా యిది !

ఉ. మండలసంచయంబు పలుమా ఱొనరించి దివిన్ విదూరమం
దుండి యుదంచితాగ్రముల నొప్పెడుతోఁకల నిశ్చలంబు లౌ
చుండు వెడందపక్షతుల నూఁచున గ్రద్దలు వ్రాలుఁ బీనుఁగుం
గండలయాస నూరుముఖగహ్వరలాలల నిండఁ జంచుపుల్.

నిదిగో !

...రసాఁచినచెట్టువలతోడ నిడు పాటిమెడలను నిక్కించి నడుచునవియు
న...గుఁబీనుంగుల నెఱిఁగాళ్ళతోఁదొక్కి ప్రేవులుముక్కులఁ బెఱుకునవియు

నీల వట్టినయట్టులెలుఁ గొప్ప నెఱచికై మొగసి తన్నుచుఁ గలహించునవియుఁ
గోర్కు లిగురొత్తఁ బేఁటులఁ గూడునవియు
దూఁకుచును గాకిమూఁకలఁ దోలునవియు
నగుచుఁ బితరులసామిబంట్లనఁగ నెందు
గుములుగుములయి రాపులుంగులు చెలంగు. ౮

(తెరలోపలఁ గలకలము) అహో! ఈశ్మశాన మెంత బీభత్సరౌద్రముగా నున్నది!

మ. అవె వ్యాపించు నమంగళోగ్రపటహవ్యాడంబరారావముల్
శివ లంతఃప్రతిశబ్దభృచ్ఛ్రుతికటుస్వీయోరుఫేట్కార లై;
తవులం గాటపువెట్ట, పెట్లుశవమూర్ధశ్రేణిను స్తిష్కముల్
స్రవియింపన్, వెలుఁగుం జితాగ్ను లివె నిశ్చంచల్యభుగ్నార్చులన్. ౯

(ముందు చూచి సశ్లాఘముగా) ఓహో! ఇట నిది బీభత్సమే యయినను మిగుల స్పృహణీయముగా నున్నది. ఓశవమా! నర్వస్వగ్రాహు లయి ప్రీతినెరపు శ్వాపదగణంబులచే యథేష్టోపభుజ్యమానంబ వయ్యెదవు. నీవెంతధన్యమవు!

చ. కరటము కాళ్లు లూని తలఁ, గన్నులమూఁతను విప్ప ముక్కుతోఁ
బెరిమను నక్కసృక్కమున ప్రేలెడునాల్కకొనం గ్రసించుఁ; గు
... రమును బీఁకు శేఫ మట గొయ్యెనరించును గ్రద్దబెజ్జముల్;
... పు యథేష్టచేష్ట లిటు శ్వాపదముల్ కు ... బ! నీయెడన్. ౧౦

చ. అదె నడు మాయదే యురము నయ్యెదెమో మవె కన్నులుం బొమల్
గద! సకలంబు నెత్తురి, వస, గండలు, నెమ్ములు, లాల లై యమే
ధ్యదశకు వచ్చె; భీరుభయదంబు నుబ్రాహ్మమహాత్రపాస్పదం
బిది; విషయాభిలాష వెడఁ గిం దొనరించు వృథాభిమానముల్. ౧౧

చండా—ఒకఁడు—(ముందుచూచి) అరే! యీపెద్దమ్రానితొఱ్ఱలో నున్న యమ్మవారికిఁ జండికమ్మకుఁ జొఁగిలఁబడు రా.

మఱియొకఁడు—అట్లే చేయుదము. రా.

ఇద్దఱు—(చాఁగిల్లి)

తే. గీ. చండుతల నుగ్గునూచంబు సలిపినమ్మ!
దన్నరాకాసిపోటులు దిన్నతల్లి!
కయిని ముమ్మొనవాలు, మై గవురుఁదోలు

రాజు—(అంతటఁ జూచి విస్మయముతో) ఓహో! యేమీ! కాత్యాయనీదేవతోప
పచారప్రియత్వము!

మ. మృతగోకాసరకంధరాలులితముల్ ప్రేలాడు నిర్మాల్యసం
గతముల్ కర్ణకఠోరటంకృతిపటుల్ ఘంటల్; కృతానూనశో
ణితపంచాంగుళిచిహ్నసంకలితముల్ దేవీతరుస్తంభముల్
సతతం బెక్కుడు యివే నిసర్గబలికాంక్షన్ ధ్వాంక్షముల్ గూసెడున్. ౧౩

(నమస్కరించి యంజలి పట్టి)

శ్లో. గ ! త
వమానప్రియే! లసత్ప్రేతే
ప్రేతాస్థిరౌద్రరూపే
ప్రేతాశని! భైరవి! నమస్తే. ౧౪

(తెరలోకలఁగలకలము)

రాజు—(ఆలకించి) అహో! దివసావసానసూచకంబు లయి నానాదిగంతములనుండి స్వస్వనీడపర్యుత్సుకతం బయలు వెడలినశకునకులములకలకలమాయెది? (పడమరను జూచి) ఆహా! యెవ్వనికిఁ గాని దైవపరిపాటి దాఁట రానిది గదా!

తే. గీ. అకట! గగనాంగణప్రదీపకుఁడు, తరళ
కాలభుజగఫణామణి, క్షణవిడంబి
తౌర్వసర్వాశివిగ్రహుం డదిగో విధురుఁ
డై యహర్పతి గూలెడు నంబురాశి. ౧౫

(అంతటఁ జూచి విస్మయముతో)

ఉ. క్రాలెడుసంధ్య వధ్యనతి, దాఁగ మసృక్ఛవి, మండరశ్మి యా
హేళి ప్రశాంతహేతిచితి, యి ధ్ధురుధూమ ముడుల్ నరాస్థులుం
బాలసమున్నిపున్నిసిమి మానిసిపుట్టియ గాఁగఁ గాలకా
పాలికలీలకున్ భువనపాళి పొసంగె నహో శ్మశాన మై. ౧౬

రా—(చూచి) అరే!—

తలలు నఱుకు పట్టు దలకొట్టఁ బడువాని
యట్టు పొర్లు గుర్రింకుగట్టు సేరఁ
గవాలు లూని గోనంగులట్టులు
చీఁకటులును గ్రిము కొని

రాజు—(అంతటఁ జూచి ధైర్యముతో) ఆహా! యీశ్మశానభూజంబు లిప్పు డెంత గంభీరభీషణంబు లయి చూపట్టుచున్నవి!

ఉ. కొమ్మలదాఁకఁ బై కెగసి కూబలు గుండ్రలు గొల్వఁ గోటరా
న్యమ్ముల; తెక్కలార్చుకొను చౌదలఁ గూయుచు వ్రాలు గృధ్రముల్;
రెమ్మలఁ గ్రుళ్ళిత్రేవు డయి వ్రేలుశవమ్ములు గాలు గొట్ట, రా
ద్రమ్మఁగ నోర మంట లడరన్ నరియండునిగుడ్చు ఫేట్కృతుల్. ౧౮

చండా—ఒకఁడు—(జనాంతికముగా) అరే! యెన్నెన్నోదినుసులదయ్యాలకీపక్కన పువలికిమిట్ట యాటపట్టు. కాఁబట్టి మన మిక్కడనుండి పెందలాడ దాఁటుదమురా

మఱియొకఁడు—(జనాంతికముగా) అలాగే చేయుదము రా.

బు— కాశముగా) ఓరీ! పెద్దమూలముదలఁ దలఁ దాల్చి రేయింబగలు నీ వేప ఱిల్లక యీవల్లకాడు కాచుక యుండ వలయుఁ జుమీ.

రాజు—(సంతోష తో) మహాప్రసాదము. స్వామి యాన తిచ్చినట్లే చేసెదను.

ంఁ గ ల .)

యముతో ఓయమ్మో! రేయింటి గోలకోల లప్పుడే యుప్పతిల్లుచున్నవి.

! మనము వేళంబ యూడనిఁబాడుదము రా. (నిష్క్రమించుచున్నారు)

తో నడచి చూచి) ఓహో! యేమీ! కాసి మూఁకలబీభ

ములు!

నపాదునూతులకు నీ డగుకన్నుల, బుఱ్ఱముక్కులన్,

వ వం . గ్రూవదనంబుల, బీఱనరాలపిక్కలన్,

గొంకర లఁ, గుటకోటరనిమ్నతరోదరంబులన్

సంకలితంబు లై మెలఁగు నఁకులభంగిని గాణవచ్చటల్.

(సకౌతుకముగాఁ జూచి) ఓహోహో! యీపిశాచనిచయముల క్రీడాకలహ కా మేమి సొంపుగా నున్నది!

ఉ. త్రాగెడు నొక్కఁ డొక్కరుకరంబుననెత్తుటికోర లాగి; యా
త్రాగెడునోర జాఱురుధిరం బెగనాకు మఱొండు; గాఱి భూ
భాగమునందుఁ బేరినది స్వాద మొనర్చు నొరుండు; దావకీ
లాగలి దీర్ఘర క్తకుటిలం బగు జిహ్వక లొట్ట వేయుచున్. ౨౦

(కౌతుకమునఁ జూచి చిఱునవ్వుతో) ఔరా! మోటవాండ్రపరిహాసమువలె రా సులకేళీవిలాసము రసాంతరమును బొందుచున్నది!

చ. మృదుమధురాంగచేష్టల రహించెడునంగమభంగు లేడ? దీ
ర్ఘదశనఘట్టజాగ్నికణకాండము లొండొరుచుంబనంబు లం
త్యదినపతన్మహోల్కలతతద్యుతు లీనుమిథఃకటాక్షముల్
ప్రదళదురోస్థిపంజరరవంబు లివేడ దృఢోపగూహముల్? ౧౨

(ఏవవడుచుం జూచి) ఛీ! యిది యత్యంతబీభత్సముగా నున్నది.

చ. పెనుసొదఁ జుంయిచుం యనెడుపీనుఁగుఁబుఱ్ఱియఁ దీసి సోగయె
మ్ముగనఁ, బ్రళయానిలసు... త్ర్కాతి నుష్ట్రాని యూఁది, ప్రేత మా
...ని తన పెద్దనో ... ...నం, బొ
క్కన వెడలంగ ...

(నృత్యతి నభినయించి) ఓహో! వీనిని జూచెదు వేడు

క సామియాదేశమున నుండి శ్మశానమం దంతటఁ ...ర

పు నభినయించి) ఓహో! యేమీ! యీనిశీధిని గంభీరభావము!

ఉ. క్రమ్మెను జిమ్మచీకటి, జగ మ్మఖిలంబును దిగ్విభాగశూ
న్యమ్ముగ, మిణ్ణుపల్లముల నంఘ్రులు దొట్రిల, దృష్టిపాతముల్
వమ్ముగ, లాంతివర్ణములు నష్టముగా, దితకజ్జలాగమి
త్ర మ్మొకనీలిమంబె పరితస్స్ఫురితంబుగ నద్వితీయ మై. ౨౩

కానీ బిగ్గఱగాఁ బలుకరించెదను. ఓరీ! యెవ రక్కడ? ఇదిగో! నేను గాటికాపరిని. మీకెల్లరకు నాయకుఁడను. నాయానతి నాలకింపుఁడు.

క. పడయక నాయాదేశం
బిడకయు మృతకంబలంబు నెవ్వరుగానీ
నడపంగ రాదు మననపుఁ
గడఁగావింపంగ వలయుకర్జము లెవియున్. ౨౪

...నుండు నేఁడు మొదలుగా—

చ. వలె శిరసావహింప నిది వల్లెయటం చిట నప్రమత్తు లై;
చులుకగ సామిశాసనముఁ జూచుట కేను సహించువాఁడఁ గా
నలజలజాననేంద్రమరుదబ్ధిపతుల్యున కైన నొండుమా
...లు గలవానికిం బ్రబలిభటమ్ము మదీయభుజ మ్మగుం జుమీ. ౨౫

వి. ...ఁడును మాట లాడఁడు! పోనీ. మఱియొకచోట కేకవేసెదను. (నడ

...హూ! యెవరక్కడ (తెరలో) ఇదిగో నోయి నేను.

రాజు—(ధైర్యముతో) ఓహెూ! యేమీయాప్రత్యుక్తి! కానీ. మాటనవ్వాడిని బట్టి వెళ్ళి వాఁ డెవ్వఁడో నిపుణముగా నరసెదను. (నడచి తెరవంకఁ జూచి విస్మయముతో) అహెూ! యితఁ డెవఁడు?

తే. గీ. బూది మైఁ బూసి ఖట్వాంగమును ధరించి,
కాంతములు నుజ్జ్వలంబులుగా నరాస్థి
భూషలు, కపాలపాణి యై పొలుచు; నరక
రంకమూళి సాక్షాద్భూతరాట్టా యితఁడు. ౨౩

(తరువాతఁ గాపాలికవేషుఁడు ధర్ముఁడు ప్రవేశించుచున్నాఁడు.)

ధర్మ—ఇదిగో నోయి నేను.

క. అడుగక చేకుఱుబికిరము
గుడుచుచు, నింద్రియచయంబు గుదియించి వెసఁ గ
డచి భవ మనుశ్మశానము
కడు బీభత్స మగునట్టి కాటఁ జరింతుఁ. ౨౪

లోచించి) భగవానుఁడు రుద్రుఁడు మహావ్రతము నాచరించె నన్న నది యాయనకుఁ బోలును. కామచారుల కిది యత్యంతము ప్రకర్షము గదా! అయినను.—

క. విమలతపోద్వైతము సుల
భము, భైక్ష్యాద్వైతము సులభంబు, క్రియాద్వై
తము సులభం బాత్మాద్వై
తము మా ౖము దుర్లభంబు తల పోయంగఁ, ౨౫

ంతటఁ జూచి సాశంకముగాఁ దనలో)

చ. భువనములం దిరంబుగను బ్రోచెదువాఁడను నేను, నన్నుఁ ద
ద్భువనయుతంబుగా నెపుడుఁ బ్రోచెదునట్టిది సత్య మందుచేఁ
గువలయనాథునత్యమును గొండొక శోధనముం బొనర్ప ని
వాడమి యీనికృష్టతమజాతిపరి హాణం బొనర్చితిఁ."

ర్యముతోఁ దనలో) ఔరా! యెంతలేసిదుఃఖములు సంప్రా
వ.. ప దగాన రానియీరాజర్షి చరిత్ర మాశ్చర్యజనక మగు-
ము కిది ప్రకృతియే గదా!

చ. అరయఁగ దుఃఖ మంచు సుఖ మంచును నేర్పడి యున్న దేది? యు
ర్వర సుఖదుఃఖపు న్వ్యతికరంబు ఘటిల్లు వివేకహీనతన్
బరమ మగున్ మహాపురుషభావ మనిర్వచనీయ మేదిమే
దురసుఖమున్ సుఖంబుగను దుఃఖము దుఃఖముగా గణింపదో. 30

కాపా. వానియొద్దకే పోయెదను. (నడచి చూచి సశ్లాఘముగా) అహెూ యిదిగో నా మహాత్ముఁ డిక్కడనే యున్నాఁడు. సమీపించెదను. (అట్లుచేసి) ఓయిరాజా! సిద్ధిభాజనంబవు గమ్ము.

రాజు—మహావ్రతచారు ...లకు మీకు .

కాపా—రాజా! మే ... యొ ...

రాజు—(లజ్జపడుచున్నాఁడు)

కాపా—రాజా! నీవు బిడియపడకుము. మేము యోగచక్షుల ... త్తాంత మంతయు గోచరించినది. ఇట్టియవస్థయం దున్నను మా... యందు నీవు దరిద్రుఁడవు గావు.

తే. గీ. పరులయుపకారమునకు నెబ్బంగి నయినఁ
గాకమానరు బుధులు నిక్కంబు చూడు
కుహూపునందును జంద్రుండు బహుతరముగ
సంతసిలఁ జేయఁడే వనస్పతిచయంబు. 3೧

కావున సావధానుఁడ వయి యవధరింపుము.

రాజు—ఇదిగో నవహితుఁడ నయి యున్నాను.

కాపా—ఉ. వ్రాలుమహత్త్వముల్ గలుగువజ్రరసాయనపాదలేపబే
తాళురు ధాతువాదమును దగ్గుటికాంజనసైత్యకామినీ
జాలవిధానముల్ గయివసంబులు నా కవి యంతరాయపుం
జేలములం దిరస్కృతిని జెందనిచందము మందలింపుమీ. 3౨

రాజా నీవు విఘ్నములు రాకుండ నాజ్ఞాపింప వలయు.

రాజు—అయ్యా! సాధక! యీశరీర మస్వాధీన మని యోగబలంబున నీ వెఱింగిన వాఁడవే గదా! కాఁబట్టి స్వామ్యర్థావిరోధంబుగాఁ బ్రయత్నించెదను.

—ఓరాజా! యిందు స్వామ్యర్థవిరోధ మేమి యున్నది? భగవదాజ్ఞామాత్ర ప్మునసే ఘాకు సమీహితంబుచేఘూఱఁ గలదు. ఇదిగోఁ జూడు మీదాపుననే సిద్ధర

సంబుల మహానిధాన మొకటి యున్నది. తదర్థము మేము కృషిచేయువారము. నీ విక్కడనే యుండి విఘ్నప్రత్యూహ విషయంబున సావధానుండవు గమ్ము. (సప్రక్ష్మా-మించుచున్నాఁడు)

రాజు—(ధైర్యముతో నంతటఁ దిరిగి) విఘ్నములారా! తలఁగు తలఁగుఁడు. సర్వథా మీపరిసరణంబు ప్రతిహతంబు గావలయు (తెరలో) మహాప్రసాదము. మహాప్రసాదము.

క. ఓరాజ! నీకు వివృత
ద్వారంబులు శ్రేయములు, స్వయంవరలు మహా
దారలు విద్యలు, సిద్ధులు
సైర్వాగత లెవఁడు మీఱుఁ ద్వచ్ఛాసనమున్. 33

రాజు—ఏమీనాయదృష్టము! నామాటకు విఘ్నంబు లనుమతించినవి. నాకిది మహా నందము.

(తరువాత విమానచారిణులు విద్యలు ప్రవేశించు చున్నారు)

వి—(శీఘ్రముగా సమీపించి) రాజా! హరిశ్చంద్ర! భాగ్యమున వర్ధిల్లుచున్నావు.

ఆ. వె. ఎందుకౌశికు నిన్న ఋషివర్యుఁ డాగాధి
పట్టి బిట్టు గినిసి బాధపెట్టె
నట్టివిద్యలము త్వదాపదలకు మూల
మ్ములము వచ్చినార మలఘుచరిత. 34

రాజు—(చూచి యాశ్చర్యముతోఁ దనలో) ఓహో! యేమీ! యీపూజ్యారాంద్రావిద్యలా! త్రిలోకవిజయిను లగు విద్యలారా! మీకునమస్కారము.

విద్య—రాజా! మేము నీవారల మయినారము. మమ్ములనాజ్ఞాపింపుము.

రాజు—తల్లులారా! మీరు న న్ననుగ్రాహ్యునిఁగాఁ దలంచితిరేని మి మ్మొక్కఁడు వేఁడుకొనెదను. దయచేసి భగవానుని కౌశికునకు మీరు వశపడుఁడు. దానం జేసి నే నమ్మానీందురిన కనపరాద్ధుండ నయ్యెదను.

విద—(విస్మయముతో నొండొరులను జూచుకొని) రాజా! నీయిష్టము. (ని-ంచుచున్నారు)

తరువాత బేతాళునిచే నిధానము మోపించుకొని కాపాలికుఁడు ప్ర-న్నాఁడు)

కాపా—(త్వరితముగా సమీపించి) రాజా! భాగ్యమున వర్ధిల్లుచున్నావు. ఇదిగో సంసిద్ధరసం బగునీమహానిధానము నీకు లభించుచున్నది. సర్వశక్తిమంత మీరసేంద్రము నీ వుపయోగింపుము.

ఉ. ఓనరనాథ దీనియుపయోగముచేతన కాదె సిద్ధులా
మానిత మైనస్వర్భువనమార్గము, మృత్యువు గెల్చి, పొంది సం
తానవనీనమంజరులఁ దద్దయు శోభిలుమేరుభూమిభృ
త్సానువులం జరింపుదురు సంతతసౌఖ్యరసావశాత్ములై. ౩౫

రాజు యయ్యా! - ...భావ...రుద్ధము స్వామిద్రోహము సంఘటిల్లును ... !

కాపా—(ఆశ్చర్యముతోఁ దనలో) ఓహో! యెంతవింత! కానీ. (ప్రకాశముగా) రాజా! యది యట్లయినచో నీవీమహానిధానమును గయికొని నిన్నును ... త్రంను దాస్యంబువలనఁ బోలఁగించుకొమ్ము.

రాజు—అయ్యా! నా కది యెట్లు గాఁగలదు? దానభావ మధన మని కదా మనీషులు శాసించియున్నారు. స్వామ్యర్థమయినచో దీనిని నేను నిరాకరింపను. నీకోరిక నా కనుమతమే. కాఁబట్టి నీ విట నుంచిన యీ మహానిధానము ను స్వామ్యర్థము పరిగ్రహించుచున్నాను.

కాపా—(ఆశ్చర్యముతోఁ దనలో) ఓహో ధైర్యము! ఔరా జ్ఞానము! ఏమీ యీ మహానుభావత్వము!

క. ప్రలయపవనంబు తాఁకునఁ
జలియించుఁ గులాచలములు సత్యంబుగ ని
శ్చలములు ధీరులమనములు
చలింప వవి యెంత లేసి శ్రమముల నైనన్. ౩౬

కాఁబట్టి నా కెందు కీ యతినిర్బంధము? (ప్రకాశముగా బేతాళునితో) భద్ర! పోయి నీ వీభూపతి సమీహితము నాచరింపుము.

తా—(నమస్కరించి) చిత్తము సాధక! (నిష్క్రమించుచున్నాఁడు.)

పా—(అంతటఁ జూచి) రాజా! విభావరి ప్రభాతప్రాయ మయినది. మే మిఁకఁ బోయివత్తుమా?

—అయ్యా! సాధక! దుష్ప్రసితకథలయందు మమ్ము స్మరియింపుఁడు.

కాపా—రాజా! నిన్ను దేవతులు స్మరియింపఁగలరు. (నిష్క్రమించుచున్నాఁడు)

రాజు—(తూర్పు చూచి సప్రసాదముగా) అహా!

తే. గీ. గాఢతిమిరంబు పంచబంగాళముగను
సంధ్య యరుణుండు నిజపురస్సరులు గాను
నఖిలభువనజాతానుగ్రహార్థ మిదిగోఁ
బయికి వచ్చుచు నున్నాఁడు భాస్కరుండు. ౩౭

కాఁబట్టి నేనును బరమపవిత్ర యగుభాగీరథీతీరమునకుఁ బోయి స్వామ్యాదేశమున నుం
డెదను. (నిష్క్రమించుచున్నాఁడు)

గద్య. ఇది శ్రీపరమేశ్వరవరప్రసాదలబ్ధసరసకవితాధురంధర వడ్డాది సాధువంశక్షీర
రాకరరాకాసుధాకరాచ్చనామాత్యపౌత్త్రహరితసగోత్త్రపవిత్త్రగుణకదంబలక్ష్మాం
బాగర్భశుక్తిముక్తాఫల సూరపరాజప్రధానతనూభవ విబుధవిధేయ సుబ్బరాయనా
మధేయాంధ్రీకృతచండకౌశికనాటకంబునందుఁ జతుర్థాంకము.



శ్రీ ర స్తు.

చండకౌశికనాటకము.

పంచమాంకము.

(తరువాత వికృతమలినవేషుఁ డయి రాజు ప్రవేశించుచున్నాఁడు)

రాజు—(విచారముతో నిట్టూర్పు పుచ్చి) అన్నా! యెంతకష్ట మెంతకష్టము!

ఉ. పంతము మా[illegible] గల్గి[illegible], సుతుం
గాంతను విక్రయించవలని, [illegible], నయ్యొ! దు
ర్దాంతము లింత లాపదలు రా నతిమూఢకఠోరదుర
స్వాంతత నెంతదారుణము సల్పితినో తొలుమేన నైవ !
హాహాతవిధీ! నీవే బలవంతుఁడవు.

మ. నను నానమ్రశిరోధరుం దపసి కిన్కన్ రాజ్యలక్ష్మీవిము
క్తునిఁ గావించి మిగిల్చె నేత్రయ మయో దుఃఖప్రియా దుర్విధీ
కనలే కచ్చటఁ గూడ నీదుకపటక్రౌర్యంబులం జూపితే
తనయున్ నన్నును నాతిఁ గోలుపడితిం ద్వద్దుర్విచేష్టం బ్రుటిన్.

చ. అనుదినముం గృశాంగి నిశలం దతిదీనత వెచ్చ నూర్చుచున్
దనకు లభించు నావలన దాస్యవిమోచన మంచు నాత్మలో
ననుకొని, పట్టి యుంచుఁ దనప్రాణము నాదువునస్సమాగమం
బున కను యిట్టికష్టదశఁ బొందినవానికిఁగ న స్నెఱుంగమిన్.

(నిట్టూర్పు పుచ్చి) హావత్స! రోహితాశ్వ!

ఉ. దాదులబొమ్మ్రైయదుగు ధారుణి మోపి యెఱుంగవీవుతం
డ్రీ! దెస మాలి యాకటికి నేలను నేఁడెటు గూర్కుచుంటివో?
యాదల మానికంబు నటు లానతి భూపతులాసనిన్ను న
య్యో! దుడుకుందనంబున వటూత్కర మేపని కెందుఁ బంచునో.

డవుగ నిశ్వసించి సకరుణముగా)

చ. పడని మ్న్నపద లొగ్గినాఁడఁ దల దాల్పన్; వానికిన్ స్వాగతం
బిడుమల్ మేళ్ళఁ గృతార్థసుస్థమతి హాహింపన్ సమూవంబులే;

యొడిసెజ్జం బవళించుప్రాయమున నయ్యో! క్రూరదైవాహిచేఁ
గొడుకా! దష్టుఁడ వైతి వియ్యది. హృదిం గోయుఙ్ సదా అంపమై. ౫

(సాశంకముగా) వత్సా! నీకుఁ బాపము శాంతించును గాక. అమంగళము తొలంగు
ను గాక.

"ఒడిసెజ్జం బవళించుప్రాయమున నయ్యో క్రూరదైవంబుచేఁ
గొడుకా దుర్దశఁ బొంది తియ్యది హృదిం గోయుఙ్ సదా అంపమై"

(ఎడమకన్నును, కుడిభుజము నదరుట సూచించి సంతోషముతో)

క. అదరెడును వామలోచన
ముదరెడు దక్షిణభుజంబు నోహో వ్యసనా
భ్యుదయంబులు రెండును నా
కొదవం గల వనుచుఁ జాటుచున్నవి పోలెఙ్. ౬

ఆలోచించి) అయినను నా కింకను వ్యసనాభ్యుదయవిచారమెందుకు? దురాత్ముఁడు
హరిశ్చంద్రహతకునిపని సర్వము సమాప్తం బయినది గదా!

ఆ. వె. ఇంతకన్న నింక నెక్కుడౌ వ్యసనంబు
నభ్యుదయము నేది యగును నాకు
నకట పాతకునకు నభ్యుదయద్వార
మిప్పు డొక్కమరణ మే తలంప. ౭

(రచిమ్ముకొని చండాలుఁడు సత్వరముగాఁ బ్రవేశించి)

డా—అరే! చిన్నికొడుకునకు—

రాజు—(సాశంకముగా) భద్రా! చిన్నికొడుకున కేమి?

చండా—ఓరీ! నేను జెప్పునది యిది. చిన్నికొడుకునకుఁ జేరువఁ గూరుచుండి కొండొ
క యాఁడుది కడుపు దరిగోయ నెంతో జాలిగా నేడ్చుచున్నది. కావున నీవు వేవే
గ నావంకకుఁ బోయి దానిచేతఁ బీనుఁగుఁ బాతఁ బుచ్చుకోరా. నే నిది సామి
యొద్దకుఁ బోయెదను. (నిష్క్రమించుచున్నాఁడు).

రాజు— నడచుచున్నాఁడు).

తెరలో అయ్యో! కొడుకా! అయ్యో! నాకన్న తండ్రీ! ఎక్కడ నున్నావు?
పలుకవేమిరా బిడ్డా?

—(విని శోకముతో) కటకటా! యీప్రలాపమెంతదారుణముగా నున్నది.

గువాత ముందు చెప్పినట్లు శోకమును నటించుచు శైబ్య ప్రవేశించుచున్నది.)

శైబ్య—అయ్యో కొడుకా! అయ్యో నాకన్నతండ్రీ! ఎక్కడనున్నావు? బలుకవేమిరా బిడ్డా? (మాఁనుపడుట నభినయించి యెట్టకేలకుఁ దెలివి నొంది కన్నీళ్ళతో) హా పుత్ర! హా పుత్రా! యెక్కడనున్నావు? మాఱు వలుకు తండ్రీ! అయ్యో! యిది యేమిరా బిడ్డా! మీతండ్రిగారు విడిచిపెట్టినట్లే యదృష్టహీనురాలిని నన్నిప్పుడు నీవును విడిచిపెట్టితివి. ఇది యుక్తమగునా యన్నా? (మూర్ఛిల్లుచున్నది.)

రాజు—(విని చూచిదుఃఖముతో) పాపమీదీనురాలిని భర్తకూడఁబరిత్యజించినాఁడా? ఛీ! యీపాపి [illegible] ష్కరుణత యే గదా!

శైబ్య [illegible] ? కొడుకెక్కడకుఁ బోయెనో గదా (చూచి కౌఁగిలించుకొని) కొడుకా! నాతో [illegible] టలాడవేమి? నాయనా! యొక్కర్తను భయపడుదును గదా! ఈభీషణమైన మహాశ్మశానమును [illegible] విచ్చి చూడవేమిరా? (ఉన్మాదముతో) బిడ్డా! యేమనుచున్నావు? పాధ్యాయుల యానతిని గానకుఁబోయి పూవులు గోయుచుండఁగా మాఁనితొఱ్ఱలో నుండి నల్లత్రాఁచు బుస్సుమని లేచి కాటు వైచిన దనుచున్నావా? అయ్యో తండ్రీ! యే దేదోయి నల్లత్రాఁచు? అది నన్నెందుకుఁ గఱవదురా కొడుకా? (అంతటఁ జూచి) ఇది యెల్లను గల్లకల్ల. ఇక్కడ నల్లత్రాఁచెక్కడ? (కూర్చుండి సకరుణముగా) హా కుమార! కుమార! లేరా. ఒజ్జలకొఱకు నీవు దెచ్చిన య [illegible] న యీమారేడుఁబత్త్రిని నూపుఁజేనిలో మొలచిన యీదర్భాంకురము [illegible] ర నాయన కిచ్చిరారా. హోమవేళ యాయన కతిక్రమించునని [illegible] కొనలేవురా. బిడ్డా? అయ్యయ్యో! నీతోవచ్చిన బ్రహ్మచారులందఱు [illegible] ల్లు సేలుదురు గదా! లేలెమ్ము (లేవఁ దీయఁ బోవుచు సావేగముగా ఏమి..? నాయనా! నిర్భాగ్యురాలిని నన్ను నిజముగానే విడిచిపెట్టితివా? దూరమైతివిరా తండ్రీ? అయ్యో! చచ్చితివిరా బిడ్డా! (మూర్ఛిల్లుచున్నది.)

రాజు—దుఃఖముతో అహాహా! కరుణాగంధశూన్యన కాకటికి దైవమునకైన నీయార్తాలాపములు దుశ్శ్రవంబులుగదా!

శైబ్య—హా! నాథ! సర్వథా నిష్కృప! విశ్వస్తచిత్తుఁడ వయి నీ విప్పు డెచ్చట నున్నావు? నీయుత్సంగమునఁ జెంగలించు ననుంగునిసుంగున కిప్పడెంతటియవస్థాంతరము సంప్రాప్త మాయునదో కనుఁగొనుము. ఆర్యపుత్రా! యేమఱక బిడ్డను గాపాడుమని నాకాజ్ఞాపించితివి. పాపశీలను నేనాలాగునఁ గావింప నయితిని.

రాజు—(సవిశేషకరుణంబుగా) ఆహా! యీపరిదేవనము లాయములను గోయు చున్నవే.

శైబ్య—(మృతుని ప్రత్యంగము దడవిచూచి) హాయన్నా! క్రొన్నెలచెన్నున వన్నెమీ ఱు నిది నీనెన్నుదురు గదా! పుత్రకా! యొత్తయినకెప్ప వెండ్రుకల నొప్పి పర్యం తపాటలంబు లయి సుస్నిగ్ధధవళంబు లగునివి నీకన్నులు గదా! కొమరా! సుఘటి తాస్థిబంధకఠినవిస్తీర్ణ మిది నీహృదయఫలకముగదా! తండ్రీ! సంహననంహననుండవు, నీయాకృతి యాకృతాంతహతకున కేమియవలక్షణము దోఁపించిన దోయి. *నత్యసం ధున కార్యపుత్రునకు మందభాగిని నగునాచరితమం దాలాగునఁ బ్రమాదము గలిగి నది ర్వథా ధర్మమకారణము; లక్షణమప్రమాణము; విజ్ఞానవేదు లళీకవాదులు; అయ్యయో! సాముద్రికవిచలక్షణు లెంద తెందఱో వీని యవయవలక్షణములయందు విశ్వాసము గలవారయి యితఁడు దీర్ఘాయుష్మంతుండు, వంశోద్ధారకుండు, సార్వ భౌముండు గాఁగలఁ డని పలుమాఱు ప్రశంసించిరి. ఆప్రశంసనము లన్నియు మం భాగ్యురాల నయిన నాకర్మమున నసత్యములే యయిపోయినవి.

జు—(సాశంకముగా) అయ్యో! యేమీ! యిది యంతయు నాకే తగిలివచ్చు చు న్నది (నిపుణముగాఁ జూచి కన్నీళ్ళతో) హా! యే మిది?

మ. గొడుగుం బోయి శిరంబు, పెద్ద నుదు, రక్షుల్ దీర్ఘముల్, చిన్నిలే.
యడుగుల్ చక్రసులక్షితంబులు, భుజా లాజానులంబుల్, స్ఫుర
జ్జడజంబుల్ కరముల్, గళుఁ గృశము, వక్షం బాయతం, బన్నువాఁ
గడు పీపాపఁడు చక్రవర్తిపదయుక్తక్షత్రియాంకూరమే.

[illegible] వచ్చి దుఃఖముతో) అయ్యో! నిజముగా మారోహితాశ్వున కిదే యీాకు. అం దుచే నాహృదయమున కనుమానము గలుగుచున్నది. కానీ. వత్స కమంగళము గాక.

శై— హా భగవానుఁడా! కౌశిక! యిప్పుడుగదా నీవు కృతార్థుఁడ వయితివి!

రాజు— (సావేగముగా) హా! యేమిది! భగవానునిఁ గౌశికుని నిందించుచున్నది; ఎ యిం కయు భేద మన్నది కానరాదు. ఈమె పరదారా యెట్లు లగును. [illegible]స్విని శైబ్యయే తడవుగఁ దేఱి చూచి నకరుణముగా) ఇంక ?

[illegible] వి స్వన మెల్లు రాల్పడె నదే యేడ్వఁ మహార్తధ్వనిఁ;
[illegible]ం దుమ్మెదకప్పుఁబెన్నెఱి నెఱుల్; చిక్కెఁ సమస్తాంగముల్

మదికిం బోలుప రాక; నెమ్మొయిజిగిఙ్ మాలిన్యముం బొంది ప్రాఁ
తది యొూచిత్తరురూపుచందమున వేద్యం బయ్యెడుఙ్. లేఖలఙ్. ౯

హా! వత్స! రోహితాశ్వ! యెక్కడ నున్నావు? పలుక వేమిరా తండ్రీ! (మూర్ఛిల్లి మరలఁ దెలిసి రోహి శ్వునిఁ జూచి)

తే. ... ళఙుగ్గులురచిత మైన
స్వారికూఁకటిజడలు వ్రేల
మధుపలంఘితముగ్ధతామరసశోభ
నెసఁగునీమొగ మిపు డొప్ప దేర తండ్రి.

హా వత్స! హా రో తాశ్వ!
నందన! హా ... శికదక్షి

చ. అనిమిషు లొందఁ దృప్తి వివిధా ... లేదు;
చనకుల కీప్సితార్థము లొసంగను లేదు ... దనం
బును నెలకొల్ప లేదు; సుఖముం గనలేదు కులార్హ మూపరం
బున వటబీజపున్మొలక వోలె వృథాపాలివోయితే సుతా.

మఱియు నోరిచిన్నియన్న!

చ. శిర మభిషేకతోయమునఁ, జేతులు దానమునఙ్, బదద్వయం
బరినృపమాళిపాతమున నందఁగ లేదు పవిత్రతఙ్; మనో
హరభుజముల్ ధనుర్గుణకిణాంకములం ధరియింప లేదు; నీ
వుర కుదయించి రూపఱి తయో! ప్రతిపచ్ఛశిలీలఁ బుత్రకా.

(ఆలోచించి) నే నింక నిల్లిందు కుండ వలెను. ఈయేడ్చుచున్న దేవియొద్దకుఁ నన్నెఱింగించుకొనియెదను. కా దిది యయుక్తము. ఈవఱకే పుత్రశోకమున మల మల మాఁడుగుచున్న యీదీనురాలికి స్వదశావిపర్యయంబున మఱింతయాతన గలిగింప నేటికి? (తన్నుఁ జూచుకొని) ఓరిదురాత్మా! హరిశ్చంద్ర హతక! నీ వింకను జావ వేమిరా? ఇంతకన్నను నీ వేమి చూచెదవు? (మూర్ఛిల్లి మెల్లగాఁ గన్నులు విచ్చి) దురాత్మా! హరిశ్చంద్రహతక! యిట్టిదురవస్థయందును నీపాడుప్రాణములను విడిచిపెట్టఁ జాలకున్నావు. ఆత్మహత్యఁ గావిం కొనువాని మునక్షఁ దప్పించుకొనఁ జూచుచున్నావా యేమి? ఛీ! మూర్ఖ :—

గీ. దారుణాంధతమిస్రాఖ్యనారకమున
నిప్పుడే పోయి మునుఁగు టొకింత మేలు

పుత్రముఖచంద్రరాహిత్యమునను జిమ్మ
చీఁకటులు గ్రమ్మ దెసల వీక్షింప కుండ. ౧౩

ఉ. ఇంతయు నంత యంచు మితి యెక్కడఁ బుత్రవియోగజాత దు
ర్దాంతదురంతవేదనకుఁ? దాదృశయాతన లేదు లేద యం
ధంతమమందు రౌరవము నం గ్రకచోత్కటభైరవాసిప
త్రాంతరమందు శాల్మలిని నక్కట పాయపుఁబూయవీచికన్. ౧౪

ఇంక నాలస్య మెందుకు? పుత్రశోకానలదహ్యమానుండ నగు నేను భాగీరథీతీరంబున కుఁ బోయి యీశరీరమును బరిత్యజించెదను. (మెల్లగా నడిచి, తలంచుకొని సంభ్రమముతో) అయ్యయ్యో! నేను బరాధీనుఁడ నన్నమాట బొత్తిగ మఱచి పోయితి నే. (విచారించి దుఃఖముతో) అన్నన్నా యెంతకష్ట మెంతకష్టము!

క. మృతివలనను గాంతురు ని
ర్వృతి నతిశయముగ స్వతంత్రవృత్తులు ధన్యుల్
క్షితిలోన నాత్మవిక్రయు
లతిపాపులు పాయఁ జాల రకటా యసువుల్. ౧౫

(దుఃఖించుచు) అయ్యో! మందభాగ్యుఁడను నే నా కోరికకును దూర మయి పోయితిని.

తే.గీ. దారుణం [illegible] యీదుఃఖభారమునకుఁ
దగినయాపు [illegible] ది ధైర్య మొకటి;
యేలి నాతనియానతి యింత మీఱఁ
[illegible] గు నారక మప్రతీకార మరయ.

హా దుఃఖానలదందహ్యమానుండ నగునన్ను వివేకజలంబులం జల్లార్చు
[illegible] ము [illegible] యింౘెదను.

[illegible] ని [illegible] క్త హా నడుమ; నవ్యక్తంబ యాదిం దుదిన్; [illegible]
[illegible] ధా జగము; తత్ప్రంచత్వ మబ్రం బాక్షో;
[illegible] తర [illegible] ంగవలనవ్యాపార హా ంస్పృతిన్
[illegible] యోగములకున్; ఖేదంబు మోహాత్త మే. ౧౭

వని. అయ్యో యీవల్ల కాటిపాలిణము నన్నింకను వి [illegible] పొ
[illegible] ం నే నేమి చేయుదును. (కన్నీరు దుడుచుకొని) శాఖ [illegible] శా
మున నురిపోసికొని యీపాడుజీవము పోఁగొట్టుకొనియెద (ఉరిపోసి
కొన్నది.)

రాజు—(చూచి తొట్రుపాటుతో) అయ్యయ్యో! యిప్పుడు మఱియొక జీవితవ్యసన ఫలము సంప్రాప్త మగుచున్నది. మందభాగ్యుఁడను నే నిందు కేమి చేయుదును? (ఆలోచించి) కానీ. ఈలాగునఁ జేసెదను. (మఱియొకచోటికిఁ బోయి "మృతి వలనను గ్నాంతురు నిర్వృతి" యను నీ పూర్వోక్త పద్యము చదువుచున్నాఁడు.)

చ. కనఁ బరలోకభూములు స్వకర్మవిభేదవిపాకవిభ్రమం
బునను విరూఢమార్గములు వో మ్మనుచుం బరలోకతత్త్వవి
జ్జనములు మాయ సజ్జనము సల్పి హసింతురు నెమ్మనంబునం
దనిశ మపార మైనయవశాత్ములయేతదసార సంసృతిక్. ౧౪

శైబ్య—అపురపురా యెంత [illegible] మెంత పనాదను మరణ హేూత్సవవ్యాసక్త హృదయ నయి పరాధీన [illegible] న [illegible]. నేనా బదరి యట్లే చేసి యుంటి నేని జన్మాంతంమున న [illegible] డుసు గదా! అయ్యో! యప్రతీకారదారుణ [illegible] దాఁక సహింమరుచానను? కానీ. కాలోచితము నాచరంచి దాన [illegible] శుశ్రూషచేత బ్రాహ్మణోత్తము నారాధించుచు నదృష్టహీనురాల [illegible] నే లోకమునఁ గ్రమ్మఱ జన్మింప కుండ వ్రతోపవాసనియమంబుల నీదేహంబు శో జేసికొనియెదను. (పాద పేర్చుచున్నది.)

రాజు—(చూచి దుఃఖముతో) అయ్యో! యీమె. కాలోచితకర్మమున క[illegible] రంభించినది. (నలు) దేవీ బాగుబాగు! నీ విట్టియవస్థయం దయిన నా త్యము నతిక్ర [illegible] ంప కున్నదానవు. ఇంక నే నీమెను సమీపించి ప్రభుశాసనము వేర్చెదను. (సమీపించి విచారముతో) దేవీ! (అర్ధోక్తిని నోరు మూసికొని మహాభాగ్యురాల!

ఉ.క. పడయక నాయాదేశం
బిడకయు మృతకంబలంబు నెవ్వరు గానీ.
నడపంగ రాదు. మనసపుఁ
గడఁ గావింపంగ వలయుకర్జము లెవి యుక్. ౧౫

కాఁబట్టి మృతకంబలము నీయవలయును. (కన్నీళ్ళుడంచుకొని చేయి సాఁచుచున్నాఁడు.)

[illegible] యము నటించుచు) భద్రముఖ! దూరముగా నుండుము. నేను నీకిచ్చెదను. లజ్జించుచు) ఉన్నాఁడను.

—(రోహితాశ్వునిశరీరముమీఁదనుండి బట్ట తీసి యిచ్చుచు. హస్తమునుజూచి విస్మ

యముతోఁ దనలో) ఏమిది! చక్రవర్తిలక్షణలక్షితం బయ్యు నీచెయ్యి యిటువంటివ్యాపారమునం దుపయుక్తమైనది! (సమీపించి మెల్లగా నెల్లయవయవములు చూచి యానవాలు పట్టి) ఏమిది! అయ్యో! ఆర్యపుత్రులా? (తత్తఱపాటుతో) హా! యార్యపుత్ర! రక్షింపు రక్షింపు. (పాదములమీఁదఁబడుచున్నది.)

రాజు—(తొలఁగి) దేవీ! చండాలదాస్యదూషితుండ నయిన నన్నంటఁ దగదు. అడిల్లు మాఱడిల్లుము.

శైబ్య—(ఊఱడిల్లి) అయ్యయ్యో! యిది యేమి?

రాజు—దేవీ! యిది పూర్వజన్మకర్మములపంట. నీ విందుకు విలపింపకుము. మృతకబాలకుని దెమ్ము.

(దుఃఖముతో నిచ్చుచున్నది) ఆకాశమునుండి పుష్పవర్షముకురియుచున్నది.

—(వింతతోఁ జూచుచున్నారు.)

శ్లో) క. ఔరా దానము, శీలం
బౌరా, ధీరత్వ మౌర, యౌరా సత్యం
బౌరా యోరుపు, జ్ఞానం
బౌరహరిశ్చంద్రభూపహర్యక్షునకున్. ౨౧

—(విని సశ్లాఘముగా) ఆహాహా! యె... గా.. యార్యపుత్రుని గుణశ్లాఘవల ద...ము .. అడించుచున్నారు. అ... నీ...ణశ్లాఘమున ...ఱగాని యార్య ...టివాని కీదృశావస్థ తటస్థ... ... చూడ సర్వథా ధర్మ మకారణము. సత్య... విజ్ఞాన మంథకా వర్తనము.

...డు ప్రశంసించుచున్నాఁడు.)

హా! మహారాజహరిశ్చంద్ర! నే కా... ...వేటు

...లఘుతమసత్యవాక్యముల దానములన్ మఱి యార్జితం... ...
ర్మములను లోఁతిభూపతులమండలి కెయ్యవి దు... ...ంబు ల
వ్విమలతరాత్మదర్శనపవిత్రము లై తగుశాశ్వతంపులో
కములను నేను నీకు నొసఁగం జనుదెంచినవాఁడ నియ్యెడన్. ౨౧

కావున నీ వింక విచారింపకుము. వత్స! రోహితాశ్వ! యూ... ...ముు.

రాజు—(చూచి సంతోషముతో) ఏమీ భగవానుఁడు ధర్ముఁడా ... ...యభి...
వాదనము చేయుచున్నాను.

శైబ్య—స్వామీ! ప్రణమిల్లుచున్నాను.

రోహి—(మెల్లమెల్లగాఁ గన్నులు దెఱచుచున్నాఁడు.)

ధర్మ—రోహితాశ్వ!

క. పితృధర్మపాలితుండవ
యితి వీ కుమార; మరల నేతెంచెను నీ
గత సైనయట్టిప్రాణము
క్షితిప్రజలను నేలుకొనుదు చిర మూఱడుమా. 22

రోహి—ఓహెూ! మాయమ్మ వచ్చినది! అమ్మ నన్నిచ్చటి కెవరు తీసికొని వచ్చినారు?

శైబ్య—ఎవ రున్నారు నాయనా? నాకర్మమే నన్ని—

ధర్మ—వత్స రోహితాశ్వ! యిదిగో బ్రహ్మలోకాతిథి

రోహి—ఓహెూ! నాయనగారా? రక్షింపుఁడు రక్షింపుఁడు.
చున్నాఁడు)

రాజు—పుత్రకా! చండాలసేవాదూషితుని నన్ను నీవు ముట్టఁగూడదు.

ధర్మ—రాజా! నీ వింక నీదీనాలాపములను జాలింప వచ్చును. ఏమనఁగా—

శా. నీయిల్లాలిని గొన్నబ్రాహ్మణుఁడు పత్నీనంయుతుం డెవ్వఁడో
హేయాకారముతోడ నిన్నుఁ గొనినా డీమాలవాఁ డెవ్వఁడో
న్యాయం బొప్పఁగ నెంచఁ జేయుదువొ రాజ్యం బెల్ల గుహ్యాంబు భూ
పాయా ధార్మ్యమెఱుంగ నీ కిపుడు దివ్యాలోక మే నిచ్చెదన్. 23

వఁడు రా పరిచారకుఁ డక్కడ?

రుషుఁడు—(ప్రవేశించి) స్వామీ! యాజ్ఞాపింపుము.

ధర్మ—ఓరీ! విమానమును దీసికొని రమ్ము.

పురు—చిత్తము స్వామీ (అట్లు చేయుచున్నాఁడు)

ధర్మ—మహారాజా! నీ వీవిమాన మధిరోహించి దివ్యనేత్రమున సర్వము నెట్లున్నదో విలోకింపుము.

రాజు—చిత్తము మహానుభావ! (దివ్యవిమాన మారోహించి ధ్యానము నటించి) * ఓ హెూహెూ! విద్యలు దన్నుఁ బొందిన వన్నసంతోషముచేత భగవానుఁడు కౌశికుఁడు మా రాజ్యమును విడిచి మంత్రుల కప్పగించినవాఁడు.

ధర్మ—మహారాజ! భవదీయ మగునత్యవాక్యమును బరీక్షింప వేఁడి యాతపోగనుఁ డు

ట్లుచేసినాఁడు కాని యాయనకు నీరాజ్యమెందుకు? నీవు సంభ్రమింపక యింక దేటగా సర్వము నాలోకింపుము.

రాజు—(వెండియు ధ్యానము నటించియానందముతో) దేవీ! నీ వెంతయదృష్టవంతు రాలవు?

ఉ. చానసగా నిసం గొనినపాయిఁ డపారకృపానిధానుఁ డీ
శానుఁడు సుమ్ము; బ్రాహ్మణియు సర్వజగజ్జననయిత్రి యద్రిజా
మానిని; నన్నుఁ గొన్నతఁడు మాలఁడు గాఁ డనఘుండు ధర్ముఁ డో
చ్చాన! యథార్థ మి ట్లగుట శోభ్యము నాసెను నేఁడు నాహృదిన్.

అ ట్లయిన నిప్పుడు రాజా కుమారుని రోహితాశ్వునిఁ బృథివీరాజ్యమున కభి షకింపుము.

—చిత్రము మహాభాగ!

సింహాసనము సింహాసనము; ఆతపత్ర మాతపత్రము; చామరము చామరము; జల కుంభము జలకుంభము.

—మ. ఇదె భాస్వన్నవరత్నసంఘటిత మాహేమోచ్చసింహాసనం
బిదిగో శారదచంద్రమండలనిభం బీధాతపత్రంబు;
ముదివెల్లి న గుహ్మోమద ... ంబు ... చామరా లివ్వె; కాం
డధిశా ... సంభృతాంబు ... ంపూర్ణస్వర్ణకుంభం బిదే.

కిఁ జూచి) ఓహో! యెంతయదృష్టము ఈరోహితాశ్వకుమారుని యభి
...త్సవమును దేవత లభినందిం ... నా ...

... త్రపయఃపరి ... ర్ణకు
భం ... మ్రోగు నివే వియందు; యుక్తమ
...వృష్ట ... చిదిగో న ర్తనముం బొనరింతు రచ్చ ... ;
చెరి యిదే నృపాలుని భజింతు రి దిగంశములన్ ... శ్వరుల్

కరణీయ మాచరితం బయ్యెఁ గావున నీ విఁక బ్రహ్మలోకమునకుఁ బ్రయాణము ...

రాజు—భగవానుఁడా!

శా. నందష్టోష్ఠత ఘోరతర్జనల విశ్వామిత్రుఁ డుగ్రుండు రాఁ
గం, దేవా ప్రజలం ద్యజించి యెట కేగం జూతు కొం
మ్ముం డో నంచు సబాష్పదీనముఖు లై ము న్నన్నునావార,
... ... దాక డఁ దాత ...దిపలోకంబులన్.

ధర్మ—రాజా! స్వకర్మనై చిత్ర్యంబునం జేసి యుచ్చావచస్వభావు లగుప్రజలకా, యంత లేసీ భాగధేయంబులు?

రాజు—మహాత్మా! విను నానిశ్చయము.

క. తిరుగుడు నయ్యైలోకము
 లరనిమునం జైన వార లందఱుతో నే
 —రకుత నాగసుపున్నైవు
 నెరసునవే వా లకును నీచూపుగతుల్. తిలో

ధర్మ—(విస్మయముతోఁ దనలో) అహో! యీరాజన్న చరిత్రము లోకోత్తరము! (ప్రకాశముగా) రాజా! బగునపర సంబా
 చేత ని నీప్రజలకుం గూడ దంపా
 కను గావలసిన దేమి యున్నదో దా నడుగుః

రాజు—భగవానుఁడా! యింతకన్నను నాకుఁ దొకట యిం నా
 చూడు—

చ. పొనఁగుటఁ జేసి విద్యలు తపోనిధి నాపయి వీఁడె గోప మీ
 నిసుఁగును బ్రాణముల్ వడసి నేలకు నయ్యెను జక్రవర్తి; నా
 కొనఁగితి నీదుదర్శనము; నొందఁగఁ గల్గెను బ్రహ్మలోకముఁ;
 గొనరఁగ నింతకన్న నొకకోరిక నా కెదలోన నుండునే. ఉత్త

అయిన ని ట్లగుఁగాక.

మత్తకోకిల. పైరుపచ్చలతోడ నిచ్చ లపారసౌఖ్యబుధాళితో
 ధారుణీపతి, గెల్పుతో వసుధాస్థలీపతి గ్రాలుతఁ;
 సారవేత్త లనుగ్రహించుత సత్కృతుల్ నిజకావ్యనం
 భారమందును బాదుకొల్పిన భవ్యపుంగుణలేశముఁ. 30

ధర్మ—తథాస్తు.

రాజు—మ. ఎవఁ డీనాటక మాడ నాన లిడి మే నెంతే గగు ర్వాన హ
 ర్షవశుం డై ఘనవస్త్రహేమమణిభూషారాసు లిచ్చెఁ దినం
 బవనీశుం డలకార్తికేయప్రథ క్షీరాంభోధితీరంబునఁ
 గవిపే ర్గ్రసతంబుగా జగములోనం గ్రుమ్మరుం గావుతఁ. 31

ధర్మ—తథాస్తు.

([illegible])

—*గద్య.*—

ఇది శ్రీపరమేశ్వరవరప్రసాదలబ్ధసరసకవితాధురంధర వడ్డాదిసాధువంశక్షీరనీ
రాకరరాకాసుధాకరాచ్చనామాత్యపౌత్ర హరితసగోత్ర పవిత్ర
గుణకదంబ లక్ష్మాంబాగర్భశుక్తిముక్తాఫల సూర
పరాజప్రధానతనూభవ విబుధవిధేయ
సుబ్బరాయనామధేయాంధ్రీకృత
చండకౌశికనాటకంబునందు
సర్వంబును బంచ
మాంకము.

సంపూర్ణము.

కాకినాడ:—శ్రీసుజనరంజనీముద్రాక్షరశాల, 1900.

తములయిన గ్రంథములును వానిమూల్యాదులును ౧౼ పటిక.

శతకము (లోకదృష్టాంత సమన్వితనీతిబోధకపద్యగ్రంథము. ౧౮౯౨ ౧౮౯౩ సంవత్సరములఁ బ్రవేశపరీక్షకుఁ బఠనీయమై ౧౮౯౮ వ సంవత్సరమునుండి ఐదవఫారము (Vth FORM) నకుఁ బఠనీయముగా నిర్ణీతమైనది.) ... రు ౦-౧౧-

సుగుణప్రదర్శకము. (౧౯౦౦ అవ సంవత్సరమున-౧ టి ఫారము నకుఁ బఠనీయముగా నిర్ణీతమైనది) ... రు ౦- ౪-

...ందనందనశతకము (విష్ణుభక్తుల కానందకరము) ... .. రు ౦- ౧-

భగవత్కీర్తనలు. (సర్వభక్తహృదయానందకరము) ... రు ౦- ౧-

భక్తచింతామణి (సర్వపండితభక్తహృదయాహ్లాదకరము) ... రు ౦- ౫-

వేణీసంహారనాటకము. (రౌద్రరసప్రధానము. భారతకథ ౧౯౦౧ సంవత్సరము పట్టపరీక్షకుఁ బఠనీయము.) ... ... రు ౦-౧౪-

విక్రమోర్వశీయనాటకము. (శృంగారరసప్రధానము) ... రు ౦- ౮-

...బోధోదయ నాటకము (అద్వైతసిద్ధాంత బోధకము ...ధానము) ... ... రు ౦-౧౧-

చండ... ...ము. (హరిశ్చంద్రకథ) ... ... రు ౦- ౮-

... ...వర్ణనము) ... రు ౦- ౫-

... ...దెలుఁగు) ... రు ౦- ...

... ...మాను వర్ణన ...వరీ మనోవికాసకరము. { చాటుప్రబంధము రెండు చంపకమాలికలు. } రు ౦- ౨-౬

సతీస్మృతి (సానుబంధము, కరుణరసము) ... ... — ౨-౬

దైవభక్తినిగురించిన యుపన్యాసము. ... ...రు ...- ౨-

సుమనోమనోజ్ఞము. (ప్రథమభాగము చిన్నయక్షరము) . రు ౦- ౬-౬

డిటో (ద్వితీయభాగము. పెద్దక్షరములు) ... రు ౦- ౯-

డిటో (తృతీయభాగము. చిన్నయక్షరములు) ... రు ౦- ౬-

పైగ్రంథములు కావలసినవారు రాజమహేంద్రవరమున దొరతనమువారి ...సనపాఠశాలయందుఁ బ్రధానాంధ్రోపాధ్యాయుఁ డగువడ్డాది సుబ్బారాయఁ ...గారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.